# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :15 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: శుక్రవారం 01-03-2024 | పేజీలు:4 వెల: 2.00


## సునీల్ భారతీ మిట్టల్‌కు అరుదైన గౌరవం

న్యూఢిల్లీ,భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు సునీల్ భారతీ మిట్టల్ కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్ ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక పురస్కారం నైట్‌హుడ్ ఆయనను వరించింది. నైట్‌హుడ్ ఇచ్చి సునీల్ భారతీ మిట్టల్‌ను బ్రిటన్ ప్రభుత్వం సత్కరించింది. కింగ్ ఛా÷-ల్గ్÷స్ 3 చేతుల మీదుగా సునీల్ మిట్టల్ ఈ అవార్డును అందుకున్నారు. కింగ్ చా÷-ల్గ్÷స్ చేతుల మీదుగా నైట్ హుడ్ అవార్డు అందుకున్న తొలి భారతీయుడిగా సునీల్ భారతీ మిట్టల్ నిలిచారు. బ్రిటన్ ప్రభుత్వం పలు రంగాల్లో విశేష సేవలు అందించిన విదేశీ పౌరులను అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన నైట్ కమాండర్ ఆఫ్ మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ బ్రిటిష్ అంపైర్ అవార్డుతో గౌరవిస్తుంది. నైట్ హుడ్ అందుకోవడంపై సునీల్ మిట్టల్ మాట్లాడుతూ.. తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. కింగ్ చా÷-ల్గ్÷స్ 3 నుంచి అత్యున్నత పురస్కారం అందుకోవడం తనకు దక్కిన గౌరవం అన్నారు. యూకే, భారత్ మధ్య ఎన్నో ఏళ్ల నుంచి గుడ్ రిలేషన్ ఉందన్నారు. భారత్, యూకే మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## బల్దియాలో డిప్యూటేషన్లకు ఎర్రతివాచీ..



హైదరాబాద్,ఒకవైపు ఉద్యోగులకు నెలవారీగా వేతనాలు సకాలంలో అందని పరిస్థితి%ొా%పైగా నిధుల్లేక లేక అభివృద్ధి పనులు పట్టాలెక్కడం లేదు. పురోగతి పనులకు అతీగతి లేదు. కాంట్రాక్టర్లు సైతం బకాయి బిల్లులు చెల్లిస్తేనే పనులు చేపడతామంటూ నిరసన ప్రదర్శనలు చేపడుతున్నారు. ఆశించిన స్థాయిలో ఆస్తిపన్ను వసూళ్లు లేవు. ఈ పరిస్థితిలో అధికార యంత్రాంగం లోపాలను సరిదిద్దుకుని పొదుపు మంత్రాలతో సంస్థను గట్టెక్కించాల్సి ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లోనూ ఇష్టారీతిన డిప్యూటేషన్లపై వస్తున్న అధికారులతో బల్దియా ఖజానాకు మరింత భారంగా మారుతున్నది. అసెంబ్లీ ఎన్నికల ముందు దాదాపుగా 15 మంది డిప్యూటేషన్‌పై డిప్యూటీ కలెక్టర్లు జీహెచ్ఎంసీకి వచ్చారు. ఎన్నికలు అయ్యాక ఒకరిద్దరికీ తప్ప.. మిగిలిన వారికి పెద్దగా పని లేదు. కొన్ని రోజులుగా వీరిని ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు ఇచ్చిన యంత్రాంగం..ప్రధాన కార్యాలయంలో సర్దుబాటు చేశారు. అయితే ఇటీవల కాలంలో ఎన్నికల బదిలీల్లో భాగంగా పురపాలక శాఖకు సంబంధించిన దాదాపు 14కి పైగా మున్సిపల్ కమిషనర్లు డిప్యూటేషన్‌పై జీహెచ్ఎంసీకి వచ్చారు. వీరిని సర్దుబాటు చేసే క్రమంలో గతంలో ఎన్నడూ లేని విధంగా డిప్యూటీ కమిషనర్లుగా ఎస్‌డబ్ల్యూఎం బాధ్యతలు అప్పగించారు. ఇష్టారీతిన వస్తున్న డిప్యూటేషన్లతో ఖజానాకు భారమే తప్ప..వారి వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఇటీవల కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సంస్థలో ఆర్థిక మాంద్యం ఉన్నప్పుడు అధికారులను తగ్గించాల్సింది పోయి వస్తున్న వారికి ఆహ్వానం పలుకుతున్నారని, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లతో సహా ఎందరో ఉన్నా రావాల్సిన ఆదాయాన్ని రప్పించలేక, ఆపై అడ్డగోలు అక్రమాలు జరుగుతున్నా వాటిని అడ్డుకట్ట వేయలేకపోతున్నారని నిండు సభలో పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో లోపాలను ఎత్తిచూపారు. కమిషనర్ రోనాల్డ్ రాస్ అప్పటి వరకు కొనసాగిన అదనపు కమిషనర్ (అడ్మిన్) సరోజను బదిలీ వేటు వేశారు. అయితే డిప్యూటీ కలెక్టర్లు విషయంలో మాత్రం నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. కౌన్సిల్ సమావేశం జరిగిన తర్వాతే దాదాపు డజను మందికి పోస్టింగులిచ్చారు. పోనీ ఈ పోస్టింగులైన అధికారుల స్థాయికి తగ్గట్లు బాధ్యతలున్నాయా అంటే అదీలేదు. గతంలో ఒకరు చేసిన పనినే నలుగురైదుగురికీ అప్పగించారు. దీంతో అధికారులు..వారికి అవసరమైన చాంబర్లు, కార్లు, సిబ్బందితో జీహెచ్ఎంసీకి ఖర్చుల భారం మరింత పెరుగుతుందే తప్ప..తగ్గదు. కేవలం తమ అవసరాల కోసం హైదరాబాద్ కు వచ్చేవారికి పునరావాస కేంద్రంగా జీహెచ్ఎంసీ మారుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నా పట్టించుకోవడం లేదు.

### అంతా గందరగోళం

గతంలో సంస్థలో వైద్యం, ఆరోగ్యం, పారిశుధ్యం, దోమల నివారణ, కుకల నియంత్రణ తదితరమైనవన్నీ ఒకే అడిషనల్ కమిషనర్ నిర్వహించేవారు. అది సైతం ఐఏఎస్ అధికారి కాదు. సహాయకులుగా ఒక జాయింట్ కమిషనర్ ఉండే వారు. ప్రస్తుతం ఆరోగ్యానికి ఒక అడిషనల్ కమిషనర్, పారిశుధ్యానికి మరో అడిషనల్ కమిషనర్, ఇందులో ఒకరు ఐఏఎస్ ..అడిషనల్ కమిషనర్లకు సహాయకంగా నలుగురైదుగురు జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు. వీరందరికీ కార్లతో సహా సకల సదుపాయాలు జీహెచ్ఎంసీ ఖజానా నుంచే అందుతాయి. ఇటీవల జీహెచ్ఎంసీకి బదిలీపై వచ్చిన ఇద్దరు డిప్యూటీ కమిషనర్లకు రెండు జోన్లలోని పారిశుధ్య పనులు అప్పగించారు. మరో అడిషనల్ కమిషనర్‌కు లీగల్, విద్యుత్ విభాగం బాధ్యతలు అప్పగించారు. ఇంకో స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌కు ఎన్నికల విభాగం జాయింట్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. రెవెన్యూ విభాగం నుంచి వచ్చిన డిప్యూటీ కలెక్టర్‌కు సైతం ఎన్నికల విభాగంలోనే మరో జాయింట్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఇంకో స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌కు ఆరోగ్య విభాగంలో జాయింట్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకో విభాగంలో ఎంతమందిని నియమిస్తున్నారో అంతే లేదు.

### వివాదాస్పద డీసీలకు కీలక పోస్టులు

ఇటీవల డిప్యూటీ కమిషనర్ల బదిలీలు జరిగాయి. ఇందులో ఇద్దరికీ కీలక పోస్టుల్లో బాధ్యతలు అప్పగించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అల్వాల్‌లో పనిచేసిన సమయంలో ఓ డీసీ మహిళపై అసభ్యంగా ప్రవర్తించడం, మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసి.. సదరు డీసీని ప్రాధాన్యత లేని పోస్టులో నియమించాలని ఆదేశించింది. కానీ సదరు డీసీని హయత్‌నగర్ బాధ్యతలు అప్పగించారు. మరో డీసీ అవినీతి ఆరోపణలు ఉండగా, సికింద్రాబాద్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ ఇద్దరి పోస్టుల వెనుక కాంగ్రెస్ పెద్దలు, ప్రొఫెసర్ ఉన్నట్లు చర్చ జరుగుతున్నది.

### భారమని తెలిసినా.. ఎందుకీ మౌనం?

జీహెచ్ఎంసీలో ప్రస్తుతం ప్రతి నెలా వేతనాలు, పెన్షన్లకు రూ. 120-130 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. అయితే సంస్థలో అవసరాల మేరకు మాత్రమే డిప్యూటేషన్లకు ప్రోత్సహించాలి. కానీ అలా జరగడం లేదు. హైదరాబాద్‌లో ఉండాలనుకునే ఉద్యోగులంతా పైరవీతో కొందరు..కమిషనర్‌ను సంప్రదించి మరికొందరు వస్తున్నారు. పోనీ వచ్చిన వారితో ఆశించిన స్థాయి ఫలితాలు శూన్యమనే చెప్పాలి. ఎందుకంటే జీహెచ్ఎంసీకి రావాల్సిన ఆదాయం రావడం లేదు. చెత్త సమస్యలు తగ్గడం లేవు. విద్యుత్ విభాగం నగరంలో చీకట్లను నివారించలేకపోతోంది. ప్రకటనల విభాగం అక్రమాలకు అడ్డాగా మారింది. రెవెన్యూ విభాగం ట్యాక్స్ ల్లోని లోపాలు అరికట్టలేకపోయింది. అంతేకాదు.. ఏ విభాగంలో చూసినా నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. ఇటీవల అభయహస్తం దరఖాస్తులు గాల్లో కొట్టుకు పోవడం అందుకు ఒక నిదర్శనం. అలాగే కార్పొరేటర్లు ఫోన్లు చేసినా.. అధికారులు స్పందించడం లేదు.

## లోక్ సభ ఎన్నికల ముందు అజెండా లేక బీఆర్ఎస్ డీలా!




హైదరాబాద్,భారత రాష్ట్ర సమితిని తెలంగాణ ప్రజలు పూర్తిగా విస్మరించారా? ఎప్పుడైతే పార్టీ పేరులోంచి తెలంగాణను తొలగిస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారో అప్పటి నుంచే కేసీఆర్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టాలని తెలంగాణ జనం డిసైడైపోయారా అంటే పరిశీలకుల నుంచి ఔననే సమాధానమే వస్తోంది. అదాలా ఉంటే.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పరాజయం పాలైన కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన క్షణం నుంచీ బీఆర్ఎస్ కు వరుసగా షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వలసలూ పెరిగాయి. వలసల జోరు చూస్తుంటే.. బీఆర్ఎస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పార్టీ మారుతున్న వారిపై విమర్శలు చేయడానికి కూడా ఆ పార్టీ అధినేతకు అవకాశం లేని పరిస్థితి నెలకొంది. ఆయన పార్టీ మారుతున్న వారిపై ఏమైనా విమర్శలు చేస్తే.. తాను అధకారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారికి తలుపులు బార్లా తెరిచి మరీ స్వాగతం పలకడమే, వారికి పదవులు కట్టబెట్టిన సంగతి గుర్తు చేసి నిలదీస్తారన్న భయం ఆయన మౌనం వహించేలా చేస్తుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన పరాభవాన్ని పక్కన పెట్టి కనీసం లోక్ సభ ఎన్నికలలోనైనా పుంజుకునేలా పార్టీని, క్యాడర్‌ను సమాయత్తం చేద్దామంటే అందుకు పరిస్థితులు సానుకూలంగా కనిపించడం లేదు. రాష్ట్రంలో ఉన్న 17 లోక్ సభ నియోజకవర్గాలకూ అభ్యర్థులను ఎంపిక చేయడమే కష్టంగా మారిన పరిస్థితి. ఈ దశలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని కనుసైగతో కంట్రోల్ చేసిన, ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా వ్యూహరచనలు చేసిన కేసీఆర్ ఇప్పుడు ఇంత డీలా పడిపోయారేమిటి? అని పరిశీలకులే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ పరిస్థితి ఇలా ఉంటే మరో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు మాత్రమే ప్రత్యేకమైన దూకుడుతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పొరపాట్లు, తప్పిదాలను కడిగి పారేస్తున్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలపై బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పుకోలేని విధంగా ఆధారాలతో సహా చెరిగిపోతున్నారు. ఈ తరుణం లోక్ సభ ఎన్నికలలో కనీసం కొన్ని స్థానాల్లోనైనా విజయం సాధించి ఆబోరు కాపాడుకోవాలని కేసీఆర్ తహతహలాడుతున్నారు. ఆ విధంగా లోక్ సభ ఎన్నికలలో పుంజుకోవాలని చూస్తున్న ఆయన బీజేపీతో పొత్తుపై పార్టీ పరంగా లీకులు ఇచ్చారు. అయితే కేసీఆర్ ఈ ఎత్తుగడ కూడా ఘోరంగా విఫలమైంది. బీజేపీతో పొత్తు వార్తలపై ఆ పార్టీ సీనియర్ నేత బండి సంజయ్ ఘాటుగా బదులిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు అని ఎవరైనా అంటే చెప్పు తీసుకెళ్లండి అంటూ ఆయన బహిరంగంగా ప్రకటించారు. దీనికి బీఆర్ఎస్ నుంచి గట్టిగా బదులిచ్చే నేతే లేకపోయారు. దీంతో బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ తహతహలాడుతుందని అందరికీ తెలిసిపోయింది. ఈ తరుణంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఉక్కిరి బిక్కిరి అయ్యే విధంగా లోక్ సభ ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానంలోనైనా విజయం సాధించి చూపండి అంటూ సవాల్ విసిరారు. అయినా కీలకమైన కేసీఆర్ నుంచి కానీ, బీఆర్ఎస్ నేతలైన కేటీఆర్, హరీష్ రావుల నుంచి స్పందన లేదు. దీంతో పార్టీ క్యాడర్‌లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. మరో వైపు ఎన్నికల ముందు రేవంత్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలనూ ఒకదాని వెంట ఒకటిగా అమలు చేస్తూ తనది మాటల సర్కార్ కాదు, చేతల ప్రభుత్వమని చాటుతున్నారు. లోక్ సభ ఎన్నికల కాంగ్రెస్ కు పూర్తి సానుకూల వాతావరణం ఏర్పడేలా చేసింది. అదే సమయంలో బీఆర్ఎస్ పరిస్థితి రోజుకూ అగమ్య గోచరంగా మారిపోతోంది. లోక్ సభ ఎన్నికలలో పోటీకి అభ్యర్థులనే ఎంపిక చేసుకోలేని దయనీయ స్థితికి ఆ పార్టీ దిగజారిపోయింది. అలాగే ఎన్నికల అజెండా కూడా ఇంకా ఖరారు చేసుకోలేని పరిస్థితి ఉంది. మేడిగడ్డ కుంగుబాటు, కాళేశ్వరం వైఫల్యాలు ఆ పార్టీని వదలకుండా వెంటాడుతున్నాయి. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్ పూర్తిగా డిఫెన్స్ లో పడిపోయింది. ఎంతగా అంటే కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ సందర్శనకు ఆహ్వానించినప్పుడు నిరాకరించిన బీఆర్ఎస్.. ఇప్పుడు అదే మేడిగడ్డ సందర్శనకు ముహూర్తం ఖరారు చేసింది. తన వైఫల్యాన్ని జనంలో మరోసారి భూతద్దంలో చూపే ప్రయత్నంగా బీఆర్ఎస్ మేడిగడ్డ సందర్శనలో పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు.. ఏం చెప్పి ప్రజల ఓట్లడగాలన్న విషయంలో స్పష్టత లేని అయోమయ స్థితిలో బీఆర్ఎస్ ఉంటే.. అధికార కాంగ్రెస్ కొలువుదీరిన ఈ మూడు నెలల వాగ్దానాలను విస్తృతంగా ప్రచారం చేయడం తోపాటు, అధికారంలో ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతున్నాయి. ఇక బీజేపీకి అయితే రామమందిరం ప్రధాన ప్రచారాస్త్రంగా ఉంది. ఏ అజెండా లేకుండా ఉన్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమే. ఈ పార్టీలో కేసీఆర్ మౌనం వీడడం వల్ల ఆయన నాయకత్వంపై పార్టీ నేతలే కాదు, క్యాడర్ కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

## సందేశ్‌ఖాలీప్రధాన నిందితుడు షేక్ షాజహాన్ అరెస్టు



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని మెసేజ్‌ఖాలీలో (సందేశ్‌ఖాలీ) మహిళలపై వేధింపులు, భూ దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టీటీసీ నేత షేక్ షాజహాన్ షేక్ (షేక్ షాజహాన్) ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. ఉత్తర 24 పరగణాల జిల్లా మినఖాలోని ఓ ఇంట్లో ఉంటున్న ఆయనను గురువారం ఉదయం 3 గంటలకు అదుపులోకి తీసుకున్న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బసిర్హాత్ కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి 5న రేషన్ పంపిణీ కుంభకోణంపై విచారణకు సంబంధించిన షాజహాన్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) బృందంపై సుమారు వెయ్యి మంది దాడికి పాల్పడ్డారు. అప్పటినుంచి ఆయన కనిపించకుండా పోయారు. దాదాపు 55 రోజులుగా తప్పించుకు తిరుగుతున్న షాజాహాన్‌ను పోలీసులు నేడు పట్టుకున్నారు. కాగా, ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశంఖాలీ ప్రాంత ప్రజల హింసాత్మక నిరసనలు జరిగాయి. ఈడీ, సీబీఐ సైతం ఆయనను అరెస్టు చేయడాన్ని కోల్‌కత్తా హైకోర్టు బుధవారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన మాజీ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్..



తాడేపల్లి: సీనియర్ ఐఏఎస్ మాజీ అధికారి ఏఎండీ ఇంతియాజ్ నేడు వైసిపిలో చేరారు.. తాడేపల్లి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ పార్టీ అధినేత జగన్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఇక కర్నూలు నుంచి ఆయన ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు సమాచారం. కాగా ఆయన బుధవారం ఉదయం తాను తన పదవికి స్వచ్ఛంధంగా రాజీనామా చేస్తున్నట్లు దరఖాస్తు చేస్తూ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆ వెంటనే అయన రాజీనామాను అంగీకరిస్తూ జీవో-477 ను విడుదల చేసింది. ఇది ఇలా ఉంటే ఏఎండీ ఇంతియాజ్ డిపూటీ కలెక్టర్ స్థాయి నుంచి ఐఏఎస్‌గా పదోన్నతి పొందారు. అనంతరం 2018కి ముందు నెల్లూరు, ఆ తర్వాత గుంటూరు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. ఇక 2019, ఫిబ్రవరి 8న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రభుత్వంలో కృష్ణా జిల్లా కలెక్టర్‌గా పోస్టింగ్ పొందారు. అక్కడే 2021, జూన్ వరకు ఆ పోస్టులో కొనసాగారు. గన్మోహన్ రెడ్డి సీఎం అయిన తరువాత ఇంతియాజ్ ను ఆ పదవి నుండి తప్పించి మైనారిటీ సంక్షేమశాఖ స్పెషల్ సెక్రెటరీగా నియమించారు. ఆతరువాత మైనారిటీ సంక్షేమశాఖ కమిషనర్, ఆ శాఖ స్పెషల్ సెక్రెటరీగా రెండు బాధ్యతల్లో ఉన్న ఇంతియాజ్‌కు వక్ఫ్‌బోర్డు చైర్మన్ పదవిని కూడా అప్పగించడం జరిగింది. చివరకు ఆయన ఆ పోస్ట్ లో ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.

## కాంగ్రెస్ సర్కార్‌ను సంక్షోభంలోకి నెట్టిన రాజ్యసభ ఎన్నికలు

సిమ్లా,రాజ్యసభ ఎన్నికలు హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ సర్కార్‌ను సంక్షోభంలోకి నెట్టాయి. సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు ఆపమని కాంగ్రెస్ సర్కార్ మెజార్టీ కోల్పోయిందని, విశ్వాస పరీక్ష ఎదుర్కోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ప్రస్తుత సర్కార్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ మంత్రి విక్రమాదిత్య సింగ్ బుధవారం ఉదయం తన పదవికి రాజీనామా చేశారు. దీంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం పంపిన పరిశీలకులతో చర్చల అనంతరం తన రాజీనామాను విక్రమాదిత్య వెనక్కి తీసుకున్నారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ సర్కార్ బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.'జై శ్రీరామ్..బన్‌గయా కామ్..'అంటూ కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులు సభలో అడుగుపెట్టారు.మంగళవారం రాజ్యసభ ఎన్నికల్లో ఓటేసిన తర్వాత ఈ 9మంది ఎమ్మెల్యేలు హర్యానాలోని పంచకులకు వెళ్లిపోయారు. అక్కడ వారికి బీజేపీ సర్కార్ కట్టుదిట్టమైన భద్రత కల్పించటం. బుధవారం బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్‌లో సిమ్లాకు చేరుకున్నారు. బడ్జెట్ సమావేశాలను బీజేపీ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. ముందు కాంగ్రెస్ సర్కార్ తన మెజార్టీ నిరూపించుకోవాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ సభలో గందరగోళ పరిస్థితి. 15 మంది బీజేపీ ఎమ్మెల్యేలను సభ నుంచి సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బయటకు పంపి.. రాష్ట్ర బడ్జెట్‌ను మూజువాణి పద్ధతిలో ఆమోదించారు. ఆ తర్వాత సభను స్పీకర్ నిరవధిక వాయిదా వేశారు. దీని ముందు బీజేపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రతాప్ శుక్లాను కలుసుకొని, కాంగ్రెస్ సర్కార్ మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ కంటే ఎక్కువ. మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్న తరుణంలో తాజా పరిణామాలు కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేశాయి.



### రాజీనామా చేసేది లేదు

రాజకీయ సంక్షోభం నేపథ్యంలో సీఎం పదవికి సుఖ్విందర్ రాజీనామా చేయనున్నారనే వార్తలు గుప్పుమన్నాయి. అయితే వీటిని సుఖు ఖండించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, తాను సీఎం పదవికి రాజీనామా చేయటం.

### నష్ట నివారణ చర్యల్లో అధిష్ఠానం

ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటేయడంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉలిక్కిపడింది. వెంటనే నష్టనివారణ చర్యలకు దిగింది. సీఎం అసంతృప్తిగా ఉన్నారని ఆరుగురు ఎమ్మెల్యేలతో చర్చించేందుకు సీనియర్ నేతలు భూపిందర్ సింగ్ హుడా, డీకే శివకుమార్, భూపేశ్ బఘేల్‌లను సిమ్లాకు పంపారు. 68 స్థానాలున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీకి 2022లో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-40, బీజేపీ-25, స్వతంత్రులు-3 స్థానాలు గెలుచుకున్నారు. తాజాగా రాజ్యసభ ఎన్నికల్లో ఆరుగురు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు కారణంగా కాంగ్రెస్ బలం 34కు తగ్గిందని సమాచారం.

## ప్రైవేటు దవాఖానల్లో ప్రభుత్వ చార్జీలు ఎందుకు?



న్యూఢిల్లీ,ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానల్లో వైద్య చికిత్సల ధరల్లో కనిపించడంపై సుప్రీంకోర్టు సీరియస్ పొందింది. దవాఖానల్లో అందించే వైద్యసేవల్లో ప్రామాణికత పాటించాలని, లేదంటే సీజీహెచ్ఎస్ రేట్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ప్రజాజీవితంలో పారదర్శకత కోసం వెటరన్స్‌ఫోరం అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు బుధవారం విచారించింది. ఈ సందర్భంగా పై వ్యాఖ్యలు చేసింది. 2012లోని 9వ నిబంధన ప్రకారం వైద్య చికిత్స ధరలను నియంత్రించాలని పిటిషన్‌లో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన సేవల చార్జీలను అన్ని దవాఖానాల్లో స్థానిక భాషలతో పాటు ఆంగ్లంలో కూడా ప్రదర్శించాలన్న నిబంధన ఎప్పటి నుంచో ఉన్నది. దీన్ని అమలులో కేంద్రం వైఫల్యాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి, కేంద్రం నిర్ణయించిన ప్రతి చికిత్స ధర ఉండాలని స్పష్టంచేసింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం కోరుతూ ఎన్నో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపిన వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదని కేంద్రం సుప్రీం కోర్టుకు వెల్లడించింది. ప్రతిస్పందించిన సుప్రీం పౌరుల ప్రాథమిక హక్కు అయిన 'అందరికీ అందు ధరలో వైద్యాన్ని' అందించడం కేంద్రం బాధ్యత అని తేల్చిచెప్పింది. నెలలోపు ప్రామాణికమైన ధరలను నిర్ణయించాలని కేంద్ర ఆరోగ్య కార్యదర్శిని కోరింది. ఒక వేళ ఈ విషయంలో కేంద్రం విఫలమైతే సీజీహెచ్ఎస్‌లో సూచించిన ధరలనే అమలు చేయాలన్న పిటిషనర్‌కు విజ్ఞప్తిని తీసుకోవాల్సి ఉంది.

## సంపాదకీయం


**శుక్రవారం 01-03-2024**

# ప్రాజెక్టుల్లో ప్రమాదాలు.. వాస్తవాలు

ప్రజల సాగు, అవసరాలకు అడ్డంగా నదీ నడగా ఆనకట్టలు నిర్మించడం ఆనవాయితీ. అయితే ఎంత పకడ్బందీగా నిర్మించారు, ప్రకృతి కన్నెర్ర చేసినప్పుడు ఆనకట్టలు దెబ్బతింటాయనేది చారిత్రక సత్యం. ప్రకృతి వైపరీత్యాల వల్ల డ్యాంలు కుంగిపోవడమో, తెగిపోవడమో, కొట్టుకొనిపోవడమో జరిగితే అపార నష్టం వాటిల్లుతుంది. కనీవినీ ఎరుగని భారీ వరదలను తట్టుకొనే రీతిలో నిర్మించేందుకు ఆనకట్టలకు ప్రమాదాలు రావని మాత్రం ఎంతటి శాస్త్రవేత్తలైనా చెప్పలేరు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒకటైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందనే లోపాన్ని ప్రభుత్వం ఆక్రోశంగా ప్రచారం చేస్తూ, ప్రజల మదిలో కేసీఆర్‌ని తొలగించే ప్రయత్నం చేస్తోంది. అయితే, ఇది కేసీఆర్ తప్పిదమా? లేదా కక్కుర్తి కాంట్రాక్టర్ల తప్పిదమా? లేదా వరద నీటి ప్రవాహం వల్ల జరిగిన సహజ తప్పిదమా అన్న ప్రశ్నకు భవిష్యత్తులో సమాధానం తప్పక దొరుకుతుంది. నిన్నటి కాగ్ నివేదికనేమో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టర్లకు భారీగా నిధులు ముట్టాయని తీక్షణంగా ఆక్షేపించింది. ఈ నివేదిక రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డికి మంచి బ్రహ్మాస్త్రంగా లభించడంలో సందేహం లేదు. నాడు బోఫోర్స్ కుంభకోణం ఉదంతాన్ని ఇక్కడ ఎన్టీఆర్, విదేశీ జనతాదళ్ పాశుపతాస్త్రంగా వాడుకోవడం జన విదితమే. ఇదంతా రాజకీయ రణరంగంలో భాగమే. కాబట్టి... ఇప్పుడీ వ్యాస ఉద్దేశం కాగ్ ఉతికారేసిన కాళేశ్వరం కాంట్రాక్టర్ల గురించి కాదు. బీఆర్ఎస్ హయాంలో నిర్మితమైన కాళేశ్వరంలోని నిర్మాణ లోపాలను సమర్థించేది ఎంతమాత్రం కాదు! ప్రకృతి విలయాల వల్ల ప్రాజెక్టులు దెబ్బతిన్న పరస్పరం విమర్శించుకోకుండా సమస్యను పరిష్కరించుకొని ప్రజలకు మేలు చేయాలన్నదే అభిమతం. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడెక్కడ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి, ఎలాంటి చర్యలు తీసుకున్నారో పరిశీలించడం సమంజసం. ప్రాజెక్టులకు ప్రమాదాలు రావడమనేది కాళేశ్వరంతోనే మొదలుకాలేదు. ఒకసారి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ప్రాజెక్టుల చరిత్ర కనిపించింది.. అనేక బ్యారేజీలు, డ్యాంలు పకడ్బందీగా నిర్మించారు ప్రకృతి బీభత్సం ముందు నిలువలేకపోయాయి. ఈ విషయం ఆనకట్టల చరిత్రను గుర్తించే విషయం. సాంకేతికంగా అగ్రస్థానంలో ఉన్న అమెరికాలోనే ఎన్నో నీటి ప్రాజెక్టుల తాలూకు డ్యాంలు నిర్మించిన కొన్నాళ్లకే మరమ్మతులు వచ్చాయి. కొన్ని తెగిపోయాయి. పశ్చిమ యునైటెడ్ స్టేట్స్‌లో హెబ్జెన్ డ్యాం కాంక్రీట్–కోర్ మట్టికట్ట డ్యాంను 1914లో నిర్మించారు. ఇది మోంటానాలో మాడిసన్ నదిపై ఉన్నది. ఈ ఆనకట్ట ఎత్తు 85 అడుగులు. పొడవు 721 అడుగులుబీ ఇతర దిగువ రిజర్వాయర్లు, జల విద్యుత్తు కేంద్రాల కోసం నీటిని నిల్వ చేయడం, నియంత్రించడం దీని ఉద్దేశం. మోంటానా పవర్ కంపెనీ వాస్తవంగా ఆనకట్టను నిర్మించింది. పీపీఎల్ కార్పొరేషన్ దీన్ని 1997లో కొనుగోలు చేసి 2014లో నార్త్‌వెస్టన్ కార్పొరేషన్‌కు విక్రయించింది. 1959 ఆగస్టు మధ్యలో 7.5 తీవ్రతతో భూకంపం వచ్చినపుడు డ్యాం దెబ్బతిన్నది. మరమ్మతులు చేశాక 2008 ఆగస్టు 30న ఆనకట్టకు ఉన్న నాలుగు హైడ్రాలిక్ గేట్లలో రెండు విఫలమయ్యాయి. అపుడు సెకన్‌కు 3,400 క్యూబిక్ అడుగులు (96 మీ. 3) నీటిని మాడిసన్ నదిలోకి విడుదల చేసింది. నిజానికి సాధారణ స్థితిలో డ్యాం నుంచి సెకన్‌కు 900 క్యూబిక్ అడుగుల చొప్పున నీరు ప్రవహించేది. ఉడ్రోవిల్సన్ అధ్యక్షునిగా ఉన్న కాలంలో ఈ ప్రాజెక్టును నిర్మించారు. భూకంపం సంభవించి డ్యాం తెగినప్పుడు హొవర్ (1959) తదుపరి, జార్జ్‌బుష్ (2008) అధ్యక్షుడిగా, వారు ఉడ్రోవిల్సన్ అవినీతికి పాల్పడ్డారని విచారణ కమిటీ నియమించలేదు. వేరేచోట డ్యాం నిర్మించే ప్రణాళిక వేయలేదు. మరమ్మతులు చేయించి డ్యాంను బలిష్టంగా చేయించారు. అది అమెరికా కాబట్టి అక్కడి రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే. ఇక్కడి వలె అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలకు గండి కొట్టి వేధింపు/ సాధింపు చర్యలు చేపట్టారు. 1975లో చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌లోని బాంక్యావో రిజర్వాయర్ డ్యాం (63 ఇతర డ్యాంలతో పాటు)విఫలమై 1,71,000 మంది మరణించారని అంచనా వేయబడింది. ఇది చరిత్రలో అతిపెద్ద ఆనకట్ట వైఫల్యంగా పరిగణించబడుతుంది. 1975 ఆగస్టులో ఈ ప్రాంతం తీవ్ర వరదలకు గురైంది. ఒక ఏడాదిలో కురిసే మొత్తం వర్షం కేవలం 24 గంటల్లో కురిసింది. దీంతో ఆగస్టు 8న డ్యాం ఆనకట్ట తెగిపోయి 700 మిలియన్ క్యూబిక్ మీటర్ల వరద నీరు విడుదలైంది. వెంటనే ఒక చైన్ రియాక్షన్ వలె, ఒక గొలుసు చర్య. ఆ ప్రాంతంలో ఉన్న ఇతర 61 రిజర్వాయర్లు కూలిపోయాయి. చరిత్రలో అత్యంత దిగ్భ్రాంతి కలిగించిన విషాద ఘటనలెన్నో ఉన్నాయి. అయినా ఆయా ప్రభుత్వాలు జరిగిన ఘటనలకు వారిముందున్న ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టి ప్రజలకు మరింత ద్వేషం కలిగేలా ఓటు రాజకీయాలకు దేశలేదు. 2009, ఆగస్టు 17న రష్యాలోని ఖకాసియాలోని సయానో–షుషెన్స్‌కయా డ్యామ్‌లోని ఒక టర్బైన్ అకస్మాత్తుగా విడిపోయింది. దీనివల్ల నష్టం వాటిల్లింది. టర్బైన్ హాల్, ఇంజిన్ గది వరదల వల్ల 10 టర్బైన్‌లలో 9 ధ్వంసమయ్యాయి. హాల్ పైకప్పు కూలిపోయింది. మొత్తం 75 మంది చనిపోయారు. అమెరికాలోనే ఇదాహొ జలపాతం సమీపంలోని టెటన్ ఆనకట్టకు 1976 జూన్ 5న ప్రమాదం వాటిల్లింది. డ్యాం లీకేజీతో ప్రధాన ఆనకట్ట గోడ కుడి ఒడ్డు మూడవ భాగం విచ్ఛిన్నమై సెకన్‌కు 2000000 క్యూబిక్ అడుగులు (57,000 మీ 3/సె) (నయాగరా జలపాతం సగటు ప్రవాహ రేటు కంటే చాలా రెట్లు ఎక్కువ) ప్రవాహం దిగువన 10 కిలోమీటర్ల వరకు సాగి 6 నగరాలను ముంచెత్తింది. భారీ జన, పశు నష్టం సంభవించింది. 1928లో సెయింట్ ఫ్రాన్సిస్ డ్యాం (లాస్ ఏంజిల్స్), 1963లో ఇటలీలోని వాజెంటొ డ్యాం ఆనకట్టలు సైతం అనూహ్యంగా ప్రమాదానికి లోనైన ప్రాజెక్టులు. ఇక మన దేశానికి వస్తే.. మొత్తం 6,138 పెద్ద డ్యాంలతో ప్రపంచంలో అత్యధికంగా ఆనకట్టలు కట్టిన దేశాల్లో 3వ స్థానంలో ఉన్నది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ప్రకారం.. ఇప్పటివరకు 42 డ్యాంలు బలహీనంగా ఉన్నాయి. కేంద్ర జలశక్తి శాఖ నివేదిక ప్రకారం.. భారతదేశంలోని ఆనకట్టలు చాలావరకు మంత్రి సుమారు వందేండ్లు ఉండేలా నిర్మించబడ్డాయి. ఇందులో 80 శాతం పెద్ద డ్యాంలు 25 ఏండ్ల పైబడినవి కాగా 234 డ్యాంలు వందేండ్లకు పైగా పాతవే తేలింది. మహారాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ 2015లో నిర్వహించిన సర్వే ప్రకారం రాష్ట్రంలోని మూడింట ఒక వంతు డ్యాంలకు తక్షణ మరమ్మతులు చేయవలసి ఉంది. మహారాష్ట్రలోని 1,231 ముఖ్యమైన డ్యాంలలో 403 పెద్ద లోపాలున్నాయి. భారతదేశంలోని విల్లుపురం నిర్మాణం తలవనూర్ వద్ద తెన్‌పెన్నై నదిపై నిర్మించిన చెక్‌డ్యాం నవంబర్ 9న ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా తెగిపోయింది. విల్లుపురంలో చెక్‌డ్యామ్ దెబ్బతినడం ఏడాది వ్యవధిలో అది రెండోసారి. జనవరిలో 'ఏనాతిమంగళం' చెక్‌డ్యాంలో కొంత భాగం తెగిపోవడంతో సాగునీటి కాలువల్లోకి భారీగా నీరు చేరింది. ఈ ఆనకట్ట కడలూరు, విల్లుపురం జిల్లాల మధ్య ఉన్నది. దీనికి ఆరు వెంట్లున్నాయి. 3 కడలూరు వైపు ఏనాటి మంగళంలో, 3 విల్లుపురం వైపు తలవనూరులో ఉన్నాయి. ఇటీవల.. గ్లేసియర్ లేక్ ఔట్ బరస్ట్ ఫ్లడ్ సిక్కింలో భారీ విధ్వంసం సృష్టించింది. దక్షిణ లొనాక్ సరస్సు, ఉత్తర–పశ్చిమ సిక్కింలో ఉన్న హిమనదీయ సరస్సు వద్ద ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా డ్యాం పగిలిపోయింది. ఫలితంగా ఉన్న జల విద్యుత్తు ఆనకట్ట ధ్వంసమైంది.

# సీమ కష్టాలపై కొత్త నాటకాలు

కడప, పాలకుల వైఖరి కారణంగా రాయలసీమలో నిరసన గళాలు వినిపస్తున్నాయి. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. ఫలితంగా తాగునీటికీ తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలస పోతున్న వ్యథా భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. ఇటీవల అనంత,కడప తదితర జిల్లాల నుంచి వేలాదిగా కూలీ పనులకు వసలపోయారు. ఈ దయనీయ పరిస్థితిపై స్పందించా ల్సిన ప్రభుత్వ తాత్కాలిక ప్రకటను చేసి మిన్నకుంది. ఆ నిర్లక్ష్యంపై అడపాదడపా వామపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగేలదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై రాష్ట్ర సర్కారు వైఖరిపై అందుకే నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు. ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. ఒకప్పటి ప్రధానమంత్రి పివి నరసింహారావు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్యమంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ



కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి చంద్రబాబునాయుడి పాలన తీవ్ర నిరాశనే మిగిల్చింది. ప్రాధాన్యత సంగతి అటు ఉంచి విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి అంటూ ఇచ్చిన హామీ అమలుకూ దిక్కులేని స్థితి ఏర్పడింది. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ–నీవా, గాలేరు–నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తుంగభద్ర హెచ్ఎల్‌సి, పెన్నా- అహోబిలం, తెలుగు గంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. వీటిని పూర్తిచేసి సత్వరంగా నీటిని అందించ డానికి బదులుగా గోదావరి జలాలను పారిస్తామ నడం, రెయిన్ గన్లతో కరువును పారదోలతామనడం ప్రజలను భ్రమల్లో ముంచే ప్రయత్నంగానే చూడాలి. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ చేయడం లేదు. సీమ కరవును దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టులకు రూపకల్పన జరగడం లేదు.

# ఖర్జూరంతో కరెంట్..! ముగ్గురు ఇంజనీర్ల అద్భుతం..!



యూఏఈ : తియ్యటి ఆరోగ్యకరమైన ఖర్జూరపు పండు అంటే ఇష్టపడనివారుండరు. ఖర్జూరంలో ప్రోటీన్స్, విటమిన్ బి6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, క్యాలరీలు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇలాంటి నేచురల్ స్వీట్ ఫ్రూట్స్‌ను గ్రామాల్లో నేరుగా చెట్ల నుంచి తీసుకుంటారు. ఇక పట్టణ, నగరాల్లో ప్రజలు కొనుక్కొని తింటారు. చాలా మంది తమ రోజువారీ ఆహారంలో ఖర్జూరాను తప్పక తింటారు. అయితే ఖర్జూరంతో కరెంట్ ను తయారు చేయవచ్చు.. అవునండీ... యూఏఈకి చెందిన ముగ్గురు ఇంజనీర్లు ఓ అద్భుతం చేశారు. ఖర్జూరం నుంచి విద్యుత్ తయారు చేశారు..!ఎమిరాటీ ఇంజనీర్లు, కళాకారుల బృందం%ొ% డాక్టర్ అల్ అత్తర్, ఒమర్ అల్ హమ్మది, మహమ్మద్ అల్ హమ్మదీ అనే ముగ్గురు సాంప్రదాయమైన మజ్దూల్ ఖర్జూరాలను ఉపయోగించి విద్యుత్‌ను తయారు చేస్తారు వాహ్ వా..! అనిపించారు. ఈ ఆవిష్కరణ ఘనత ఆ ముగ్గురికి చెందుతుంది. మజ్దూల్ ఖర్జూరాలు పరిమాణంలో చిన్నవిగా ఉంటాయి. రాగి పలకలను గట్టిగా పట్టుకోగలవు. ఈ ప్రక్రియ ఉద్దేశ్యం ఖర్జూరంలోని స్వచ్ఛమైన చక్కెరను స్పష్టమైన జీవశక్తిగా మార్చడం.

ప్రయోగం ఎలా చేశారంటే

డాక్టర్ అల్ అత్తార్, ఒమర్ అల్ హమ్మదీ, మహమ్మద్ అల్ హమ్మదీ ఖర్జూరంలో రాగి పలకలను పొందుపరిచారు. వీటిని వాహక లోహపు తీగతో అనుసంధానించారు. మోడల్ కోసం 20 ఖర్జూరాలను వాడారు. పంప్ వైర్లు గుర్తింపును పూర్తి చేస్తున్నప్పుడు ప్లేట్లు ఎలక్ట్రోడ్‌లుగా పనిచేస్తాయి. సెటప్ చిన్న మొత్తంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి వీలు కల్పిస్తుంది.

అద్భుత ఆలోచన ఇలా పుట్టింది...

తన అద్భుత సఅష్టి వెనుక ఉన్న ప్రేరణను వివరిస్తూ స్థానిక అరబ్ సంస్కఅతిలో ఖర్జూరాలకు గొప్ప ప్రాముఖ్యత ఉందని మహమ్మద్ అల్ హామాది అన్నారు. ఖర్జూరంలో దాగి ఉన్నట్లు కనిపిస్తే ఈ ప్రయోగం చేయాలనే ఆలోచన వచ్చిందని ఆ ముగ్గురు ఇంజనీర్లు చెప్పారు. సిక్కా ఆర్ట్ అండ్ డిజైన్ ఫెస్టివల్‌లో ముగ్గురు తమ ప్రాజెక్టలను ప్రదర్శించారు.

# మూగబోయిన మరమగ్గాలు..

రాజన్న సిరిసిల్ల,ఆర్థిక మాంద్యంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ నిలిచిపోయింది. ఉత్పత్తి చేసిన పాలిస్టర్ వస్త్రాలకు గిరాకీ లేక లక్షల మీటర్ల నిల్వలు పేరుకుపోయాయి. దీనితో మరమగ్గాలను బంద్ పెట్టడం అనివార్యమైంది. ఒకవైపు మార్కెట్‌లో గతంలో విక్రయించిన వస్త్రాలకు సంబంధించిన పైసలు రాక యజమానులు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు పనిలేక నాయకులు, ఆసాములు అన్నమో రామచంద్ర అంటూ అలమటిస్తున్నారు. మార్కెట్‌లో పోటీని తట్టుకునే పరిస్థితి లేక సంక్షోభంలో కూరుకుపోయిన పరిశ్రమను ఆదుకునేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్‌వీఎం, క్రిస్మస్, రంజాన్, బతుకమ్మ చీరల ఆర్డర్‌లను అందజేసి అండగా నిలిచింది. రెండున్నర కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా నెలల ఆర్డర్లు ఇవ్వలేదు. ఇస్తుందా? లేదా? అన్నది కూడా స్పష్టత లేకపోవడంతో యజమానులు సంచనాలు నడపడం సాధ్యం కాదంటున్నారు. గత ప్రభుత్వంలో పదేండ్లపాటు ఎలాంటి సంక్షోభం లేకుండా నడిచిన వస్త్ర పరిశ్రమకు.. కొత్త ప్రభుత్వంలో ఇబ్బందులు తప్పవా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బతుకమ్మ చీరల తయారీకి సంబంధించి టెస్కో సంస్థ రూ.250 కోట్ల వరకు వస్త్ర పరిశ్రమకు బకాయి పడింది. అవి ఇంకా విడుదల కానున్న యజమానులు, ఆసాములు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వస్త్ర పరిశ్రమపై పరోక్షంగా, ప్రత్యక్షంగా ఇరవై వేలమందికి పైగా ఉపాధి పొందుతున్నారు. ఏటా బ తుకమ్మ చీరల ఆర్డర్లకు సంబంధించి జీవోను ఫిబ్రవరి మాసంలో టెస్కో అధికారులు విడుదల చేస్తారు. ప్రభుత్వం మారడంతో ఇప్పటి వరకు అలాంటి ఊసే లేదని, వస్త్ర పరిశ్రమ బకాయిల గురించి అంతకన్నా మాట్లాడటం లేదని నేతలు వాపోతున్నారు.

కేసీఆర్ సారుంటే ఇంత తిప్పలు గాకుండె

మాది తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి. నేను రోజూ సద్ది కట్టుకుని సిరిసిల్లకు వచ్చి సాంచాలు నడిపిన. భీములు, కోములు లేక సాం చాలు నడవక రెండు నెలలైతాంది. కేసీఆర్ సార్ ఉన్నపుడు బతుకమ్మ చీరలు ఇచ్చిండు. అప్పుడు వెయ్యి కూలి దొరికింది. నెలకు 20 వేలు సంపాదించిన. కొత్త సర్కారు వచ్చినంక పనిచేసింది. పాలిస్టర్‌కు గిరాకీ లేదని సేట్లు సంచాలు బంద్‌పెట్టిండ్రు. కొత్త సర్కారు బతుకమ్మ ఆర్డర్లు, పాత బకాయిలిస్తేనే నడుపుతున్నారు. పొట్టకు బాగా తిప్పలైంది. 5 అన్నపూర్ణ భోజనం తిని కాలం గడుపుతున్న.–మాన లస్మయ్య, మరమగ్గాల కార్మికుడు, బద్దెనపల్లి, తంగళ్లపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా

తక్షణం ప్రతి కార్మికుడికి 15 వేలు ఇవ్వాలి

సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం అనేక ఆర్డర్లు ఇచ్చింది. ఇచ్చిన ఆర్డర్లతో నేతన్నలకు మంచి గిట్టుబాటు కూలీతో చేతినిండా పనిదొరికింది. వలస వచ్చి ఇక్కడ బతుకుతున్నారు. కొత్త ప్ర భుత్వం ఆర్డర్లు ఇస్తుందా? లేదా? అన్నది స్పష్టత లేదు. బతుకమ్మ చీరల పెండింగ్ బకాయిల గురించి ఉలుకూ పలుకూ లేదు. పరిశ్రమ బంద్ వల్ల ఉపాధి కోల్పోయిన ప్రతి కార్మికుడికి తక్షణ సాయంగా రూ.15 వేలు ఆర్థిక సహాయం



ప్రభుత్వం అందించాలి.–ఉడుత రవి, సీఐటీయూ, తెలంగాణ పవర్‌లూమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు

వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతోంది

తయారైన పాలిస్టర్ వస్త్రాలకు మార్కెట్‌లో గిరాకీ లేదు. మీటరుకు రూపాయి నష్టం వస్తుంది. రూ.20 కోట్ల విలువైన వస్త్రాలు అమ్ముడు పోక నిల్వ ఉన్నది. బతుకమ్మ చీరల తయారీకి సంబంధించి ప్రభుత్వం రూ.250 కోట్లు ఇవ్వాలి. మంత్రులను కలిశాం. ఇస్తామని హామీ ఇచ్చారు. చుట్టూ తిప్పుకుంటున్నరు. కానీ, ఇవ్వడం లేదు. పెట్టిన పెట్టుబడికి వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నాం.

## రాడిసన్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్,గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు. క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో డ్రగ్స్ కలకలం మొదలైంది. మరికొందరు సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జరిగే సమయంలో వివేకానందతో పాటు.. రాడిసన్ హోటల్‌లో డైరెక్టర్ క్రిష్ ఉన్నట్లు తెలిపారు. గజ్జెల వివేక్ నిర్వహించిన పలు పార్టీలకు క్రిష్ హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే, ఆయన డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. హైదరాబాద్‌లోని స్టార్ హోటల్‌లో డ్రగ్స్‌తో పార్టీలు చేసుకుంటున్న రాజకీయ, వ్యాపార, సినీ పరిశ్రమతో సంబంధమున్న ముఠాను ఎస్‌వోటీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు హోటల్‌పై దాడిచేశారు.

# కార్మిక బలం..

హైదరాబాద్,మట్టిలో మాణిక్యం అధికారుల్లో ఆణిముత్యంపాలనలో పారదర్శకం విధినిర్వహణలో అంకితభావం పేదల పట్ల ఉదారత్వం వెరసి బలరామ్ సింగరేణి ఇన్‌చార్జి సీఎండీ! ప్రతి రోజు 18 గంటల పాటు కార్మికుల శ్రేయస్సుకోసం తపించిపోయే బలరామ్ కోటి రూపాయల బీమా కల్పనతో ఒక్కసారిగా బయట ప్రపంచానికి ఐకాన్‌గా మారిపోయారు. బొగ్గు బావుల్లో జీవితాలను ధారపోస్తున్న శ్రమజీవులకు ఎంత చేసినా తక్కువేనన్న గట్టి నమ్మకంతో ఉండే బలరామ్, వారి కుటుంబాలకు కనీస భద్రత కల్పించాలన్న లక్ష్యంతో కోటి బీమా పథకాన్ని రచించారు. ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ప్రోద్బలంతో ఆయన సింగరేణి కార్మికులకు ఈ అపూర్వ భద్రతా పథకాన్ని అమల్లోకి తీసుకురావడంలో ఆయన కృషి ఎంతో ఉంది. ఎదగాలన్న దృఢ సంకల్పం ఉంటే ఎన్ని కష్టనష్టాలు, ఆటుపోట్లు ఎదురైనా అనుకున్నది సాధించవచ్చనడానికి నిలువుటద్దం బలరామ్. చిన్ననాటి నుంచి ఆయన జీవితం ముళ్లబాటలోనే నడిచింది. అయితే, ఆయన మనోబలం ముందు అవన్నీ తలవంచాయి జీవిత పాఠాలు నేర్పి పురోగతికి సహకరించాయి! కష్టాలనే జీవిత పురోగతికి మెట్లుగా మలుచుకున్న బలరామ్ పాలమూరు జిల్లా తిరుమలగిరికి చెందిన హూన్యా, కేస్లీ దంపతుల ఏడుగురు సంతానంలో జ్యేష్టుడు. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబంలో పుట్టిన ఆయన ఏనాడూ పరిస్థితులకు వెరవలేదు. పైగా ఎదురొడ్డి నిలిచి గెలిచాడు. తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా నిలిచేందుకు కూలి పని చేశారు. మరోపక్క చదువును ఏమాత్రం నిర్లక్ష్యం చేయలేదు. పదవ తరగతి వరకూ రోజుకూలీగా పనిచేస్తూనే చదువుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వలస వచ్చారు. కుటుంబ ఆచారం ప్రకారం చిన్నతనంలోనే వివాహం కావడంతో ఉన్నత చదువు భారమైంది%ొ% కాని ఆపలేదు. ఆటో డ్రయివర్‌గా, గ్యాస్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తూనే ఉన్నత చదువులను కొనసాగించారు. చవరకు 2010లో సివిల్స్‌లో రెవెన్యూ సర్వీసెస్‌కు ఎన్నికై ఎందరికో ఆదర్శంగా నిలిచారు. మొదటి పోస్టింగ్ ముంబయిలో ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత డిప్యుటేషన్‌పై సింగరేణికి వచ్చారు. ఫైనాన్స్, పర్సనల్ సంచాలకులుగా పనిచేసి సిబ్బంది, కార్మికుల్లో స్ఫూర్తినింపారు. ఆయన అకుంఠితదీక్షను గుర్తించిన ప్రభుత్వం సీఎండీగా నియమించింది. నిరంతరం సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రోజుకు 18 గంటలు పనిచేస్తూ కార్మికుల పక్షపాతిగా పేరుపొందారు. నిత్యం కార్మికులకు అండదండలు అందిస్తూ, సిబ్బందిని ప్రోత్సహిస్తూ విధులను నిర్వహిస్తున్న బలరామ్ హరిత ప్రేమికుడు. శ్రీరాంపూర్‌లోని ఉపరితల గని మట్టి కుప్పపై కేవలం ఒకే ఒక గంటలో 1237 మొక్కలను స్వయంగా నాటి రికార్డు సృష్టించిన ఘనత ఆయనది. ఇలా ఇప్పటికే వేలాది మొక్కలను స్వయంగా నాటి ఆయన సింగరేణి కార్మికులు, సిబ్బందిలో చైతన్యం కలిగించారు. అందరిలోనూ పర్యవరణ స్పృహ కలిగించి ఆయన అధికారులకు కూడా ఆదర్శంగా నిలిచారు. పేదరికం పిల్లల ఎదుగుదలకు అడ్డంకి కారాదన్న ఉద్దేశంతో ఆయన ఎన్నో సామాజిక బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు. తనవలె ఎవరూ ఇబ్బందులు పడకూడదన్న సంకల్పంతో ప్రతి ఏటా పేదపిల్లలకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు అందజేస్తున్నారు. అలాగే, ఆర్థిక ఇబ్బందుల వల్ల అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నామని బాధపడుతున్న విద్యార్థులకు ఆయన వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి ఆయన ఆప్తమిత్రుడు మనోధైర్యం నింపుతూ పెద్దన్నగా నిలుస్తున్నారు. నిత్యం కార్మికులకు అండగా నిలవడమే కాకుండా, సింగరేణిలో మరిన్ని ఉద్యోగాల కల్పనకు ఆలోచిస్తుంటారు. సింగరేణి విస్తరణకు ఆయన ఎన్నో ప్రణాళికల రూపకల్పనలో భాగస్వాములవుతున్నారు. ఇప్పటికే ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న బలరామ్, సింగరేణిని మరింత అభివృద్ధి పథంలో నడిపించడం ద్వారా తెలంగాణ పురోగతికి దోహదపడతారని సామాజిక నిపుణులు సైతం ప్రశంసిస్తున్నారు.

## సూర్యాపేటలో ఆటోను ఢీకొన్న బస్సు

హైదరాబాద్, రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం చెందారు. ఔటర్‌పై కారు బోల్తా కొట్టి ఒకరు, సూర్యాపేటలో మరో నలుగురు మృత్యువాత పడ్డారు. సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం ఉదయం మోతె సమీపంలో ఆటో, బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే.. మునగాల మండలం రామసముద్రానికి చెందిన 15 మంది కూలీలు మోతె మండలం బురకచెర్ల గ్రామానికి మిరపకోత పనుల కోసం ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో వారు సూర్యాపేట–ఖమ్మం జాతీయ రహదారి అండర్ పాస్ వంతెన వద్దకు రాగానే వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులను సూర్యాపేట ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సౌభాగ్యమ్మ అనే మహిళ చనిపోయారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు మధిర డిపోకు చెందినదిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ప్రమాద సమయంలో ఆటోలో మొత్తం 12 మంది ఉన్నారని, వారంతా కూలీ పనుల కోసం వెళుతుండగా ప్రమాదం బారినపడ్డారని పోలీసులు తెలిపారు. మునగాల మండలం రామ సముద్రానికి చెందిన కూలీలు మోతె మండలం బుర్కచర్లలో మిరప పనులకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. క్షతగాత్రులు సూర్యాపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇకపోతే ఔటర్ రింగ్ రోడ్డుపై మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదం బుధవారం ఉదయం సంగారెడ్డి జిల్లా రామేశ్వరం బండ గ్రామ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై చోటుచేసుకుంది. మేడ్చల్ నుంచి పటాన్ చెరు వస్తున్న బ్రీజ కారు.. అదుపుతప్పి డివైడర్ మధ్యలో నుంచి దూసుకుపోయి.. పటాన్ చెరు నుంచి మేడ్చల్ వెళ్లే రోడ్డు వైపు పల్టీలు కొడుతూ బోల్తా పడింది. ఈ ఘటనలో కారు పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న పటాన్ చెరు పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో ప్రమాదానికి గురైనవారి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ప్రమాదంపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల కాలంలో ఔటర్ రింగ్ రోడ్డుపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. 23వ తేదీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు కూడా.. పటాన్ చెరు ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదానికి గురై.. ఆమె మృతి చెందిన సంగతి తెలిసిందే. అతి వేగమే రోడ్డు ప్రమాదాలకు కారణంగా పోలీసులు చెబుతున్నా.. మనుషుల ప్రాణాలు గాల్లో కలిసి పోతుండ డంతో ఆందోళన కలిగిస్తోంది.

# సబ్సిడీ గ్యాస్ సగం మందికే..

హైదరాబాద్, మహాలక్ష్మి పథకంలో భాగంగా తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్ నిర్వహణ ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తీరా అమలు సమయంలో అనేక శరతులు విధిస్తోంది. ఈ పథకంలో లబ్ది పొందేందుకు మూడు ప్రధాన షరతులు విధించింది. ఈ మేరకు పథకం అమలు విధి విధానాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ప్రకటనలోనూ పలు ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.

40 లక్షల మందికే సబ్సిడీ గ్యాస్

రూ.50లకే గ్యాస్ ప్రస్తుత ప్రభుత్వం 40 లక్షల మంది వినియోగదారులకు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంత్రులు తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ ఈ నియామకం జరిగింది. ఇప్పుడు ఆ సంఖ్యను 40 లక్షలకే పరిమితం చేయడంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 90 లక్షల తెల్ల రేషన్‌కార్డులున్నాయి. 1.24 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. తెల్ల కార్డుతోపాటు గ్యాస్ రేషన్ ఉన్నవారి వివరాలను ఇటీవల పౌరసరఫరాల సంస్థ లెక్కతీసింది. ఈ రెండు ఉన్నవారు సుమారు 65 లక్షల మంది ఉంటారని అంచనా వేసింది. ప్రభుత్వం 40 లక్షల మందికి మాత్రమే సబ్సిడీ గ్యాస్ ఇచ్చి చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిగిలిన 25 లక్షల మంది పరిస్థితి ఏంటనేదానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ఈ 40 లక్షల మంది అర్హులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేసింది? 25 లక్షల మందిని ఎందుకు ఎంపిక చేయలేదనేదానిపైనా స్పష్టత కరువైంది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ మాత్రం ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హుల జాబితాలో పేరులేనివారు ఎమ్మార్వో వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మొత్తం డబ్బులు చెల్లించాల్సిందే

సబ్సిడీ గ్యాస్ పథకంలో భాగంగా గ్యాస్ బుక్ చేసుకునే వినియోగదారులు ముందుగా మొత్తం డబ్బును కంపెనీలకు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం గ్యాస్ కంపెనీలకు అందజేస్తే.. అవి పంపిణీకి డీబీటీ ద్వారా వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిని. అంటే ఈ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా గ్యాస్ బుక్ చేసుకునే వినియోగదారులు రూ.955 చెల్లించాల్సిందే. ఆ తర్వాత సబ్సిడీ రూ.45 ఖాతాలో జమవుతుంది. అయితే ఈ డబ్బు ఎప్పుడు జమవుతుందనే దానిపై కూడా స్పష్టత లేదు.

ప్రభుత్వం విధించిన శరతులు

-సబ్సిడీ గ్యాస్ పొందాలంటే దరఖాస్తుదారు ఇటీవల నిర్వహించిన ప్రజా పాలనలో సబ్సిడీ గ్యాస్ పథకానికి కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలి.
-దరఖాస్తుదారుకు కచ్చితంగా తెల్ల రేషన్‌కార్డు ఉండాలి.
-దరఖాస్తుదారుని పేరుపై యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ ఉండాలి.
-ఈ పథకంలో ఇచ్చే సిలిండర్ల సంఖ్యపై పరిమితి ఉంటుంది. గత మూడేండ్లుగా సదరు వ్యక్తి వినియోగించిన (బుక్ చేసిన) గ్యాస్ సిలిండర్ల సంఖ్య సగటును లెక్కించి దాని ఆధారంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇస్తారు.

ప్రజల సందేహాలు

–గ్యాస్ కనెక్షన్ కేవలం మహిళల పేరుపై ఉంటేనే ఈ పథకం వర్తిస్తుందా? లేక మగవాళ్ల పేర్లపై ఉన్నా వర్తిస్తుందా?
– సొంత గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తు చేసినవారికి హైదరాబాద్‌లో గ్యాస్ కనెక్షన్ ఉంటే వారికి ఈ పథకం వర్తిస్తుందా? వర్తించదా?
–సబ్సిడీ సిలిండర్ల కేటాయింపునకు మూడేండ్ల వినియోగ సగటును తీసుకుంటున్నారు. అలాంటప్పుడు కొత్తగా గ్యాస్ కనెక్షన్ తీసుకున్నవారికి ఈ పథకం వర్తిస్తుందా? లేదా?
– తెల్ల రేషన్‌కార్డు వాస్తవంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేయకపోతే ఈ పథకం వర్తించదా?– ప్రస్తుతం కేంద్రం ఇస్తున్న రూ.40 సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలో కలుపుతుందా? లేదా?

## పారిస్ ప్రతిపాదనలపై అధ్యయనం

గాజా : గాజాలో కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒప్పందం కోసం పారిస్‌లో చర్చల సందర్భంగా ఇజ్రాయిల్, అమెరికా, ఖతార్, ఈజిప్ట్‌లు చేసిన ప్రతిపాదనలపై హమాస్ అధ్యయనం చేస్తోంది. ఇంకా అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు వెలువడలేదు. వారం రోజుల్లో కాల్పులకు విరమణ ఉంటుందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ సూచనప్రాయంగా చెప్పారు. ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరగాలని, ఈ కాలంలో హమాస్ అదుపులో వున్న 40మంది బందీలను విడుదల చేయడానికి అనుమతించాలని, ప్రతిగా ఇజ్రాయిల్ జైళ్లలో దాదాపు 400 మంది పాలస్తీనియన్లను విడుదల చేయాలని డిమాండ్లు ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. ఖైదీల్లో మహిళలు, పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు కూడా ఉన్నారు. రోజుకు 8 గంటల పాటు ఇజ్రాయిల్ మిలటరీ వైమానిక నిఘాను నిలిపివేయాలన్న ప్రతిపాదన కూడా ఇందులో వుంది. అదే సమయంలో గాజాలోకి పంపే మానవతా సాయం పెరగాలని, రోజుకు 500 ట్రక్కుల సాయాన్ని అనుమతించాల్సి వుందని మీడియా వార్తలు కనిపిస్తున్నాయి. యుద్ధ భయంతో చెల్లాచెదురై ఇతర ప్రాంతాలకు శరణార్థులుగా వెళ్లిపోయిన పాలస్తీనియన్లందరూ తిరిగి తమ నివాసాలకు వచ్చేందుకు అనుమతించాలని హమాస్ డిమాండ్ చేస్తోంది. ఖతార్ రాజధాని దోహాలో ఇజ్రాయిల్, హమాస్ ప్రతినిధి బృందాలు ప్రత్యక్షంగా చర్చలు జరుపుతున్నారు. మార్చి 10లోగా అంటే రంజాన్ మాసం ప్రారంభం కావడానికి ముందేకాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని మధ్యవర్తులు ప్రకటించారు. ఇజ్రాయిల్, హమాస్ మధ్య మార్చి 4వ తేదీ కల్లా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరే అవకాశం వుందని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. న్యూయార్క్ పర్యటన సందర్భంగా బైడెన్ మీడియాతో మాట్లాడుతూ, బందీలను విడిపించుకునేందుకు, గాజాకు మానవతా సాయం అందేలా చూసేందుకు ఈ ఒప్పందం వెసులుబాటు కల్పిస్తోంది. ఇదేదో ఘనకార్యం సాధించినట్లుగా సంబంధిం చి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నా రు. ఇటువంటి కొన్ని వీడియో క్లిప్‌లను దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. ఇజ్రా యిల్‌ను యుద్ధ నేరస్థ దేశంగా ప్రకటించాలని కోరింది. తన తండ్రి తనకు 15ఏళ్ల క్రితం కొనిపెట్టిన గిటార్‌ను వాయిస్తూ ఒక సైనికుడు చేసిన ట్యాక్ వీడియోను చూసి నవంబరులో పాలస్తీనియన్ గాయకుడు హమదా నస్రల్లా దిగ్భ్రాంతికి తీవ్ర రూపం ఇచ్చారు.

## సోషల్ మీడియా దుర్వినియోగం

హైదరాబాద్, సామాజిక మాధ్యమాల ద్వారా కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతికతను అనేకమంది సద్వినియోగం చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా వ్యాపారాభివృద్ధికి, నైపుణ్యాల పెంపునకు కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. కానీ, అసహనపు అంచులు దాటి, క్రూరత్వపు కోరలు చాచి నచ్చని వ్యక్తులను వేధించే సాధనంగా అదే సోషల్‌మీడియాను కొంతమంది మార్చుకుంటున్నారు. తత్ఫలితంగా సామాజిక మాధ్యమాలు వ్యక్తిగత హననానికి వేదికగా మారుతుండటం ఆక్షేపణీయంతమ సందేశాన్ని ప్రజలకు చేరవేసేందుకు రాజకీయ పార్టీలు, నాయకులు సామాజిక మాధ్యమాలపైనే ఆధారపడటం నయా ట్రెండ్‌గా మారింది. శుష్క వాగ్దానాలు, శూన్య హస్తాలతో ప్రజలను మభ్యపెడుతూ సద్విమర్శలను సైతం సహించలేని స్థితికి పాలక, ప్రతిపక్షాలు చేరుకున్నాయి. అలాంటి వారి క్రియా శూన్యతతో నోటికి వచ్చిందల్లా మాట్లాడే వేదికగా సోషల్ మీడియా మారింది. వ్యక్తిగత కక్షలకు దేశ, రాష్ట్ర సార్వభౌమ త్వాలకు ముడిపెట్టి.. వాటికి సామాజిక సమస్యల రంగు పులిమే విధ్వంసకర క'థన' రంగంగా కొందరు సోషల్‌మీడియాను మార్చేశారు.

# యుద్ధం ఆగితేనే ఉక్రెయిన్‌లో శాంతి





పశ్చిమ దేశాలు ఈ ప్రాంతంలో ఆధిపత్య భ్రమలను విడనాడి రష్యాను ఆందోళనకు గురిచేస్తున్న అంశాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటేనే శాంతి లభిస్తుంది. యుద్ధ పిపాసి అమెరికా, దాని మిత్రదేశాలు అందుకు ప్రధాన అడ్డంకిగా వున్నాయి. మితవాద జాత్యహంకార ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ వారి ఆయుధంగా వున్నాడు. రశ్య –ఉక్రెయిన్ మధ్య యుద్ధం శనివారంతో మూడవ సంవత్సరంలోకి ప్రవేశించింది. ఈ యుద్ధం సమీప భవిష్యత్తులో ఆగిపోతుందన్న ఆశ పెట్టుకోలేమని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులకు భారీ నష్టం వాటిల్లిందని ఇరు వర్గాలు చెబుతున్నాయి. తనకు జరిగిన నష్టాన్ని, తన దేశంలో చోటుచేసుకున్న విధ్వంసాన్ని ఎవరూ వెల్లడించారు. ఇప్పటికే 2,00,000 మంది మరణించారని, వీరిలో చాలా మంది రష్యన్ సైనికులు ఉన్నారని పాశ్చాత్య వర్గాలు చెబుతున్నాయి. గత రెండేళ్లలో 14 లక్షలకు పైగా ఉక్రేనియన్లు శరణార్థులుగా మారారని ఐ.రా.స అంచనా వేసింది. జనాభాలో దాదాపు మూడింట ఒక వంతు (65 లక్షల మంది) ఉక్రేలు ఇప్పటికే 11 తూర్పు యూరోపియన్ దేశాలలో శరణార్థులుగా బతుకీడ్చబడుతున్నాయి. ఉక్రెయిన్‌లోని మరిన్ని ప్రాంతాలు రష్యా ఆధీనంలో ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఉక్రేనియన్ దళాలు గత వారం తూర్పు పట్టణం అవ్దివ్‌కా నుండి ఉపసంహరించవలసి వచ్చింది. గత నెలలో బఖ్‌ముత్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత రష్యా ఇదే అతి పెద్ద విజయంగా భావిస్తోంది. ఉక్రెయిన్‌లో 2022 ఫిబ్రవరి 24న రష్యా ఉక్రెయిన్‌లో సైనిక చర్య ప్రారంభమైంది. పశ్చిమ దేశాలు, అమెరికా కూటమి సైనిక కూటమి 'నాటో' ఉక్రెయిన్‌కు ఆయుధాలు, డబ్బు ఇచ్చి రష్యాకు వ్యతిరేకంగా ఎగదోయడంతో అది యుద్ధంగా మారింది. మొదటి నుండి, పాశ్చాత్య దేశాలు, వాటి నియంత్రణలో ఉన్న అంతర్జాతీయ మీడియా రష్యాను దురాక్రమణదారుగా చిత్రీకరించడానికి, ఒంటరిని చేయడానికి ప్రయత్నించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో జరిగిన అతి పెద్ద రష్యాను బాధ్యురాలిని చేయడానికి ప్రయత్నించింది. గత ఫిబ్రవరిలో మ్యూనిచ్‌లో జరిగిన భద్రతా సదస్సులో రష్యాకు వ్యతిరేకంగా జరిగే చర్యలకు ప్రపంచ మద్దతు లభించదని వారు విశ్వసించారు. రష్యాపై ఆక్షలను మరింత కఠినతరం చేయడానికి అమెరికా, యూరోపియన్ యూనియన్ నిర్ణయించాయి. యుద్ధంలో తటస్థంగా ఉన్న చైనాపైనా, యూరోపియన్ యూనియన్ ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించింది. మిలిటరీ టెక్నాలజీని రష్యాకు బదిలీ చేశారన్న ఆరోపణలపై మూడు చైనా కంపెనీలపై నిషేధం విధించాలని యూరోపియన్ యూనియన్ తాజాగా నిర్ణయించింది. మరోవైపు, యునైటెడ్ స్టేట్స్, ఇతరులు ఉక్రెయిన్‌కు వేల బిలియన్ డాలర్ల ఆయుధ సాయం అందించారు.యుద్ధం ప్రారంభమై రెండేళ్లుగాడిచాయి. జానికి ఉక్రెయిన్–రష్య దశాబ్ద కాలంగా కొనసాగుతోంది. ఉక్రెయిన్‌కు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు విక్టర్ యనుకోవిచ్ పాశ్చాత్య మద్దతుతో జరిగిన తిరుగుబాటులో పదవీచ్యుతుడైనప్పుడు రష్యా–ఉక్రెయిన్ సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో రిఫరెండం నిర్వహించి క్రిమియా ద్వీపకల్పాన్ని రష్యా తన ఆధీనంలోకి తీసుకుంది. తదనంతరం, రష్యా – ఉక్రెయిన్ దేశాలు జర్మనీ–ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో మిన్స్క్‌లో చర్చలు జరిపి రెండు ఒప్పందాలను కుదుర్చుకున్నారు. అయితే ఉక్రెయిన్ ఈ ఒప్పందాలను కూడా ఉల్లంఘించింది. క్రిమియాతో సహా కోల్పోయిన భూభాగాలను తిరిగి పొందేందుకు సైనిక శక్తిని పెంపొందించడానికి ఉక్రెయిన్‌కు సమయం ఇవ్వడానికి ఈ ఒప్పందాలు ఉద్దేశించినట్లు మధ్యవర్తులు తర్వాత ఉన్నాయి. అదనంగా, 'నాటో' ఉక్రెయిన్‌లో సభ్యత్వాన్ని అందించడానికి పాశ్చాత్య కూటమి నిరంతర ప్రయత్నాలు రష్యాకు ఆమోదయోగ్యం కాదు. ఈ విధంగా రష్యాను చుట్టుముట్టడానికి ఒక దశాబ్దానికి పైగా అమెరికన్లు కొనసాగిన రెచ్చగొట్టుడు చర్యలు రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి కారణమయ్యాయి.పశ్చిమ దేశాలు ఈ ప్రాంతంలో ఆధిపత్య భ్రమలను విడనాడి రష్యాను ఆందోళనకు గురిచేస్తున్న అంశాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటేనే శాంతి లభిస్తుంది. యుద్ధ పిపాసి అమెరికా, దాని మిత్రదేశాలు అందుకు ప్రధాన అడ్డంకిగా వున్నాయి. మితవాద జాత్యహంకార ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ వారి ఆయుధంగా వున్నాడు. ఉక్రెయిన్‌లో పాశ్చాత్య ఎత్తుగడలను ప్రపంచం అర్థం చేసుకున్నందున ఇక్కడ వారి ఆటలు సాగడం లేదు.

## ఒడిశాలో రాజశ్యామల ఆలయం

జర్సుగూడ(ఒడిశా)ఒడిశా రాష్ట్రం జర్సుగూడలో నూతనంగా రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. అక్కడి ఎమ్మెల్యే దీపాలి ఆధ్వర్యంలో దివంగత నభా కిషోర్ దాస్ కుటుంబం నిర్మించిన ఆలయంలో బుధవారం ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది. విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి చేతులమీదుగా మీదుగా ప్రతిష్టాపనోత్సవాన్ని నిర్వహించారు. దీనికోసం స్వరూపానందేంద్ర స్వామి విశాఖ నుండి జర్సుగూడ వెళ్లారు. మూడు రోజులపాటు ప్రతిష్టాపనోత్సవాలను నిర్వహించారు. జలాధివాసం అనంతరం రాజశ్యామల అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రతిష్టా హోమాల పూర్ణాహుతిలో కూడా స్వరూపానందేంద్ర స్వామి పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం మొత్తం విశాఖ శారదాపీఠం పర్యవేక్షణలోనే పూర్తయింది. రాజశ్యామల అమ్మవారి విగ్రహం తమిళనాడుకు చెందిన

# సైన్సుకు దేశంలో గడ్డుకాలం!

భారత ప్రభుత్వం వారి డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మూడు ముఖ్యమైన సైన్స్ అకాడెమీలకు నిధులు సమకూరుస్తుంది. అవి 1. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమీ (ఐఎన్ఎస్ఎ) 2. నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఎస్ఐ) 3. ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్స్ (ఐఎస్) ఈ మూడూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలు. ఈ దేశ ప్రజలకు ఉపయోగకరమైన పరిశోధనలు చేయడం వీటి ధ్యేయం! అంతేకాదు, దేశంలో ఉత్తమ పరిశోధనలు చేస్తూ, సమాజానికి మేలు చేస్తున్న శాస్త్రజ్ఞులను గుర్తించడం, వారికి అవార్డులు ప్రకటించి ప్రోత్సహించడం వీటి ఉద్దేశం. ఇందులో మూడవది ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎస్) అవార్డులు ప్రకటించబడలేదు. కానీ, మొదటి రెండు దేశ వ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక, విద్య, ఆరోగ్య రంగాలలో కొన్ని వందల సంఖ్యలో ప్రతి యేటా అవార్డులు జరుగుతున్నాయి. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల సిలబస్ లోంచి వైజ్ఞానిక విషయాలు, చారిత్రక అంశాలు తొలగించి తమ హిందూత్వ ఎజెండాను అమలుపరచాలనుకుంటున్నారు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'విజ్ఞాన ప్రసార్' లాంటి గొప్ప వైజ్ఞానిక సంస్థను కూడా మూసేసింది.అంటే వైజ్ఞానిక స్పృహకు దేశంలో తలుపులు మూసేసింది. వీటన్నిటిని ప్రధాని ప్రారంభించి, ప్రోత్సహించింది భారత తొలి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గనక, ఆయనపై వున్న వ్యక్తిగత కక్ష కారణంగానే వైజ్ఞానిక సంస్థలను ఏర్పాటు చేయడం, వాటికి ప్రతి యేటా ఇవ్వాల్సిన నిధులు అందజేయడం జరగడం ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ మ్యూజియం పేరు పి.ఎం. మ్యూజియం అని ప్రకటించడం మనకు తెలుసు. ఎలాగైనా సరే ఎక్కడా నెహ్రూ పేరు వినపించకుండా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టుగా వుంది. ఇంతటితో ఆగకుండా ప్రతి యేటా శాస్త్రవేత్తలకు ఇచ్చే అవార్డులను కూడా రద్దు చేసింది. 2022లో సుమారు 300 సైన్స్ అవార్డులను రద్దు చేసిన శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, ఈ సంవత్సరం మరో ముందడుగు వేసి, 92 సైన్స్ అవార్డులను రద్దు చేసింది. ఇలాంటి విషయాలకు పత్రికలు, మీడియా విస్తృత ప్రచారమివ్వవు. అందువల్ల సామాన్య జనానికి విషయాలు తెలియవు.కేంద్ర ప్రభుత్వ నిధులు అందుకుంటున్న అకాడెమీలు ఇచ్చే అవార్డులు ఇకపై కొనసాగరాదని ఈ ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం భావించింది. యువ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, లెక్చరర్లు, జాతీయ అంతర్జాతీయ స్థాయి సైంటిస్ట్‌ల కోసం వివిధ స్థాయిల్లో ఇస్తున్న పలు రకాల అవార్డులన్నీ ఇప్పుడు రద్దయిపోయాయి. వారికి దక్కాల్సిన గుర్తింపును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినందుకు వివిధ పరిశోధనాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పని చేసే శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు అందరూ ఆందోళన పడడం, పెద్ద ఎత్తున తమ నిరసనలు తెలియజేయడం మామూలే! అయితే ఈ కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ఏ విషయంలో చీమ కుట్టింది గనుకా? గతంలో పద్మశ్రీలు, పద్మభూషణ్‌లు, సాహిత్య అకాడెమీ అవార్డులను (అవార్డు వాపసీ) ప్రస్తుత ప్రభుత్వానికి తిప్పి కొట్టినప్పుడే ఈ ప్రభుత్వం సిగ్గు పడలేదు. ఇక ఇప్పుడు పడాలని ఎందుకు అనుకుంటుంది? ఇక మిగిలింది ఒక్కటే ఈ దేశంలో విజ్ఞాన శాస్త్రం ఎవరూ చదవకూడదు అని చట్టం తీసుకురావడమే! ఇంత చేసిన వారు ఇక ముందు అది కూడా చేయరని నమ్మకమేమిటి? మన కేంద్ర ప్రభుత్వంపై మనకు తప్పకుండా నమ్మకముండాలి. కాబట్టి, వారు సులభంగా ఈ క్రింది చట్టాలు తేగలరు. 1. దేశంలో ప్రశ్న బతికి వుండకూడదు. 2. దేశంలో వైజ్ఞానిక స్పృహ వుండకూడదు. 3. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరెత్తితే ఇకపై కఠిన శిక్షలు. 4. గత జ్ఞాపకాలు ఎవరికీ వుండకూడదు. ఎవరూ గత చరిత్రను తవ్వి తీయకూడదు. 5. ప్రభుత్వం వారి 'మన్ కి బాత్' మాత్రమే విని చెవులు ఊపుతూ వుండాలి. 6. దేశంలో మేం ప్రజాస్వామ్యాన్ని గొప్పగా బతకనిస్తున్నాం అని మన దేశ నాయకులు విదేశాల్లో చెప్పి వస్తుంటారు. వాటిని విని నోరు మెదపకూడదు.




గమ్మున కూర్చోవాలి. 7. మైనారిటీలను స్వంత బిడ్డల్లా చూసుకుంటున్నామని అంతర్జాతీయ వేదికల మీద మన నాయకులు ప్రసంగించి వస్తారు. మనమిక్కడ చప్పట్లు చరుస్తుండాలి. 8. బేటీ బచావో బేటీ పడావో నినాదాన్ని ప్రతి ఊర్లో సందు గొందుల్లో గొంతెత్తి నినదించాలి. 9. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున మహిళా క్రీడాకారుల మీద దౌర్జన్యం గుర్తింపు పొందిన నోరు విప్పకూడదు. 10. అమెరికా పర్యటనలో వైట్ హౌజ్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో భారత దేశంలో జరుగుతున్న హిందూత్వ అఘాయిత్యాల మీద, గుజరాత్ మానవ హననం మీద, జాతి వివక్ష మీద, అసమర్థ పాలనపై విలేకరులు సంధించిన కేవలం రెండు ప్రశ్నలకు కూడా సమాధానమివ్వకుండా 'ప్రజాస్వామ్యం మా డిఎన్ఎలో వస్తుందని'మన ప్రధాన నాయకుడు పిట్టకథ చెప్పి వచ్చిన వెంటనే ఎక్కడా ప్రస్తావించగూడదు. 11. వాషింగ్టన్ డిసి ప్రధాన వీధుల్లో భారత దేశంలోని కేంద్ర ప్రభుత్వం మీద అక్కడి జనం విమర్శలు గుప్పిస్తుంటే మన ప్రధాన నాయకుడు నోరు మెదపకుండా నవ్వుతూ ఏడుపు మొహం వేసుకొని రాలేదా? 12. భారత దేశంలో ప్రస్తుత హోం మంత్రి ఒక జడ్జిని చంపిన క్రిమినల్ అని వాషింగ్టన్ వీధుల్లో తమ అధ్యక్షుడు బైడెన్‌కు వినపడేంతగా మైకులు పగిలేట్లు ఉద్రేకంతో ఉపన్యసిస్తుంటే దేశం వెలిగిపోతోందని.. మనమిక్కడ మన్నుదిన్న పాముల్లా పడి వుండాలా? వద్దా? వుండాల్సిందే కదా? 13. మాజీ అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒక ఇంటర్వ్యూలో భారత ప్రధానిని ఉద్దేశించి సంధించిన ప్రశ్నలు వినిపించినా వినపడనట్లే నవ్వుతూ ఊపుతూ ఆయన గారు అక్కడ తిరగలేదా? అంత పెద్ద స్థాయిలో వున్న వారికి లేని సిగ్గు సామాన్య మానవులం మనకు ఎందుకబ్బా? పట్టించుకోవద్దు కదా? మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి. మన చర్మాన్ని మనమే మందంగా తయారు చేసుకోవాలి? తప్పదు మరిభారత ప్రధాని పర్యటనపై సూచనూ ముగ్గురు ప్రతిభావంతులైన ప్రముఖ అమెరికా సెనెటర్లు చెప్పిన విషయాలు చూద్దాం. ఇందులో మొదటి ఇద్దరు మహిళలు. చాలా తీవ్రమైన పదజాలంతో నేటి భారత ప్రభుత్వం పట్ల తమ అసహనాన్ని, ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.మానవ హక్కుల విఘాతం కలిగిస్తూ, జర్నలిస్టులను హింసిస్తూ ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేసిన ఘనమైన చరిత్ర ప్రస్తుత భారత ప్రధానిది. కోరిబుష్.మానవ హక్కులకు తీవ్ర విఘాతం కలిగించిన వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ మనం గౌరవించకూడదు. ఒకసియో కోర్ట్ ప్రధాని మోడీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను, స్వేచ్ఛాలోచనను ధ్వంసం చేసింది. ప్రతిపక్ష సభ్యుల మీద నేరాలు మోపింది. జైలు పాలు చేసింది. పౌర సంఘాల స్వేచ్ఛను హరించింది. తనను కలిసినప్పుడు అమెరికా అధ్యక్షుడు బైడెన్, తప్పక ఈ సమస్యను భారత ప్రధానికి ఎత్తి చూపాలి! ప్రశ్నించాలి!! బెర్ని సాండర్స్.దేశంలో ఇన్ని ఘోరాలు జరుగుతున్నా, అమెరికా అధ్యక్షుడు ఎందుకంత ఘనంగా భారత ప్రధానిని ఆహ్వానించారు? అందులో వున్న రహస్యమేమిటీ అంటే ఇరు దేశాల మధ్య వున్న లావాదేవీలు ముఖ్య కారణం అంతకు మంచి అక్కడ భారత ప్రధానికి వ్యక్తిగతంగా లభించిన గౌరవమేమీ లేదు.

# వైసీపీకి చెక్ మేట్

విజయవాడ విజయమోవీర స్వర్గమో!.. అనే రీతిలో ఏపీలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పుడే ఇలా అందరినీలో నరాలు తెగే ఉత్కంఠకు తెరలేపుతుంటే.. టీడీపీ, జనసేన ఉమ్మడి పోరాట ఫలితంపై రాజకీయ విశ్లేషకులు తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు. ఏయే స్థానాల్లో ఈ రెండు పార్టీల ప్రభావం ఎంత ఉంటుందో అంచనాలను రెడీ చేస్తున్నారు. అసలు కథేంటంటే.. ఆంధ్రప్రదేశ్?లో రాబోయే ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తొలి జాబితా ప్రకటించారు. జనసేనకు 24 స్థానాలు కేటాయించగా.. అందులో ఐదు స్థానాల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. టీడీపీ 94 స్థానాల్లో అభ్యర్థుల పేర్లను తొలి జాబితాలో వెల్లడించింది. లోక్?సభ స్థానాలకు వచ్చే సరికి జనసేనకు 3 స్థానాలు కేటాయించారు. వాటికి అభ్యర్థులను ఖరారు చేయాలి. బీజేపీతో పొత్తు విషయంలో క్లారిటీ వచ్చిన తర్వాత టీడీపీ ఎన్ని లోక్?సభ స్థానాల్లో పోటీ చేస్తుందో స్పష్టత రానుంది.. అందుకే ఎంపీ అభ్యర్థుల జోలికి వెళ్లలేదు. ఇక తాజాగా టీడీపీ ప్రకటించిన 34 స్థానాల్లో 10వేల లోపు ఓట్ల తేడాతోనే గత ఎన్నికలలో ఓడిపోయింది.. ఇప్పుడు జనసేనతో కలవడం వల్ల 34 స్థానాల్లో గెలుపు సునాయాసమని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు.

ఆ 34 స్థానాలపైనే.. ఉమ్మడిసేన గంపెడాశలు

ఉమ్మడిగా టీడీపీ–జనసేన ఎన్నికలకు సిద్ధమైన నేపథ్యంలో ఈ ప్రభావం వైఎస్సార్ సీపీపై ఎంత? అనేది ఆసక్తిగా మారింది. గత ఎన్నికల్లో ఎవరికివారే రీతిలో విడివిడిగా పోటీచేశారు. కానీ, తాజా ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి వెళు తున్నాయి. దీంతో ఓట్లు చీలకపోతే.. చాలా వరకు నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీకి ఇబ్బంది తప్పదని ఉమ్మడి సేన ఆశపడుతోంది. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలిచిన స్థానాల్లో వైసీపీ ఈ సారి మరింత బలం పుంజుకున్నా.. టీడీపీ జనసేన మాత్రం సొంత లెక్కలతో ఆత్మవిశ్వాసం ప్రదర్శిస్తున్నాయి.

వైసీపీకి 5 వేలలోపు మెజారిటీ స్థానాలు

2019 ఎన్నికల్లో 5వేల లోపు మెజారిటీతో వైఎస్సార్?సీపీ గెలిచిన స్థానాలు 12 ఉన్నాయి. విజయవాడ సెంట్రల్ 25 ఓట్ల మెజారిటీ రాగా , తిరుపతి 708ఓట్ల మెజారిటీ, పొన్నూరు– 1,112 ఓట్ల మెజారిటీ, నెల్లూరు సిటీ– 1,988 ఓట్ల మెజారిటీ , తణుకు– 2,195 ఓట్ల మెజారిటీ , నగరి – 2,708 ఓట్ల మెజారిటీ , కొత్తపేట –4,038 ఓట్ల మెజారటీ , ఏలూరు– 4,072 ఓట్ల మెజారిటీ , యలమంచిలి– 4,146 ఓట్ల మెజారిటీ , తాడికొండ– 4,433 ఓట్ల మెజారిటీ , ప్రత్తిపాడు – 4,611 ఓట్ల మెజారిటీ , జగ్గయ్యపేట–,778 ఓట్ల తేడాతో తెలుగుదేశం ఓడిపోయింది. వీటిలో టీడీపీ–జనసేన మిత్రపక్షం ప్రభావం ఎక్కువగానే ఉండనుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. కానీ ఈ 12 స్థానాల్లోనూ విజయం తమదేనని వైసీపీ ధీమాగా ఉంది.10వేల లోపు మెజారిటీ స్థానాలు2019 ఎన్నికల్లో 5 నుంచి –10 వేల లోపు మెజారిటీతో 22 స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. రామచంద్రపురం –5,168 ఓట్ల మెజారిటీ , మంగళగిరి – 5,337, కర్నూలు – 5,353, ముమ్మిడివరం – 5,547, శ్రీకాకుళం –5,777, మచిలీపట్టణం – 5,851, విజయనగరం – 6,417, నరసాపురం– 6,436, ప్రత్తిపాడు (ఎస్సీ)– 7,398, తాడిపత్రి – 7,511 , విజయవాడ వెస్ట్–7,671, పెడన –7,839, పీలేరు –7,874, అనకాపల్లి – 8,169, చిలకలూరిపేట – 8,301, బొబ్బిలి–8,352, భీమవరం – 8,357, కాకినాడ రూరల్ – 8,789, సంతనూతలపాడు – 9,078, కైకలూరు – 9,357, భీమిలి –9,712, వేమూరు – 9,999 ఓట్ల తేడాతో టీడీపీకి ఓటమి తప్పలేదు. . తాజాగా ఈ నియోజకవర్గాల్లో జనసేన–టీడీపీ ఓట్లు చీలక పోతే.. ఈ 22 స్థానాల్లో వైసీపీకి గడ్డు కాలమే అని ఉమ్మడి సేన ఆశపడుతుంది. ఇవ్వన్నీ పాత లెక్కలు, అసలు లెక్కలు వేరేగా ఉంటాయని, ఈ స్థానాల్లో తాము గెలవటం ఇప్పటికే ఖాయమైందని వైసీపీ నేతలు వాదిస్తున్నారు.

ఆ డజనే వైసీపీకి యమడేంజర్

అధికార పార్టీ ఎంత ఆత్మవిశ్వాసం ప్రదర్శించినా.. 12 స్థానాల్లో ఇరకాటం తప్పదని రాజకీయ విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. ఎందుకంటే టీడీపీ, అధికార పార్టీ ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. టీడీపీ, జనసేన బలం చెక్కు చెదరటం కష్టం. అదే జరిగితే ఏపీలో వైసీపీ 175 ఖాయం అని పొలిటికల్ ఎనలిస్టుల వాదన. కానీ, భీమవరం, నర్సాపురం, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, ముమ్మిడివరం, తణుకు, కొత్తపేట, ప్రత్తిపాడు (గుంటూరు జిల్లా), విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, పెడన, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేనకు అభిమానుల సంఖ్య ఎక్కువగా ఉంది. గత ఎన్నికల్లో ఓడిపోవటానకి ప్రధాన కారణం పోల్ మేనేజ్ మెంట్ లేకపోవటమే అని రాజకీయ పరిశీలకుల అంచనా.. జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ పోటీ చేసిన భీమవరం నియోజకవర్గంలో జనసేనకు 62,285 ఓట్లు వస్తే%ొా% టీడీపీకి 54,037 ఓట్లు లభించాయి. అధికార పార్టీ అభ్యర్థికి సుమారు 70 వేల ఓట్లు రావటంతో సుమారు 8 వేల కోట్లతో జనసేనాని దెబ్బతిన్నారు.

టీడీపీ, జనసేన పోటీతో ఈజీ..

ఇప్పుడు ఇదే సీటులో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే.. వీరిద్దరి ఆధిక్యాన్ని అధిగమించాలంటే అధికారపార్టీకి కనీసం లక్ష పదిహేన వేల ఫిక్సెడ్ ఓటు బ్యాంకు ఉండాలంటే అతిశయోక్తి కాదు. ఇక నర్సాపురం నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి నయనార్ 49,120 ఓట్లు, తెలుగుదేశం పార్టీకి 27,059 ఓట్లు లభించగా విజేత వైసీపీ అభ్యర్థికి 55,556 ఓట్లు వచ్చాయి. ఇక్కడ కూడా ఉమ్మడి బలమే ఎక్కువ. మిగిలిన పది నియోజకవర్గాల్లో జనసేన ప్రభావం ఇలా ఉంది. ముమ్మిడివరంలో జనసేనకు 33,334 ఓట్లు, కాకినాడ అర్బన్ లో 30,188 ఓట్లు, కాకినాడ రూరల్ లో 40,001 ఓట్లు, తణుకులో 31,921 ఓట్లు, కొత్తపేట 35,833 ఓట్లు, ప్రత్తిపాడు (గుంటూరు జిల్లా)లో 26,721 ఓట్లు , విజయవాడ వెస్ట్ లో 22, 367 ఓట్లు, విజయవాడ సెంట్రల్ లో 29,333 ఓట్లు ( ఈసీటును సీపీఎంకు జనసేన ఇచ్చింది) , పెడనలో 25,733 ఓట్లు, మచిలీపట్నంలో 18,807 ఓట్లు జనసేన చీల్చింది. ఈ స్థితిలో ఈ సారి టీడీపీ, జనసేన ఈ నియోజకవర్గాల్లో జత కలవటంతో%ొా%ఉమ్మడి అభ్యర్థికి ఎలాంటి ఇబ్బంది ఉండదని రాజకీయ పరిశీలకుల అంచనా. కానీ, ప్రభుత్వ వ్యతిరేకత ఇక్కడ పని చేయకపోయినా ఓట్ల బదిలీ జరగకపోయినా.. వైసీపీ ఎగిరి గంతులు వేయటం ఖాయం.

## రాజీవ్ హత్యకేసు దోషి సంతాన్ మృతి

చెన్నై,దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషిగా ఉన్న సంతాన్ చెన్నై ఆస్పత్రిలో మృతి చెందారు. కాలేయ వ్యాధితో బాధపడుతున్న సంతాన్ చెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాలలో చికిత్స పొందుతూ మరణించాడని హాస్పిటల్ డీన్ ఇ థెరానీరాజన్ తెలిపారు. అతని బాడీకి పోస్ట్ మార్టం చేస్తున్నామని చెప్పారు. మృతదేహాన్ని శ్రీలంకకు పంపడానికి చట్టపరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. సంతాన్1991లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని హత్య చేసిన కేసులో 20 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. 2022లో సుప్రీంకోర్టు అతడిని విడుదల చేసింది. సంతన్ శ్రీలంకకు చెందిన వ్యక్తి. విడుదలైన తర్వాత సంతాన్ అదే కేసులో నిందితులుగా ఉన్న మరో ముగ్గురు కలిసి తిరుచ్చిలోని ఓ ఇంట్లో నివాసం ఉంటున్నాడు.

# కాంగ్రెస్ హాట్ సీటుగా ఖమ్మం..అందిరి కన్నూ ఈ సీటుపైనే




ఖమ్మం,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశావహులకు ఖమ్మం సీటు హాట్ కేక్‌లా మారింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి ఇది గ్యారెంటీగా మారింది. దీంతో అందరి కన్నూ ఖమ్మంపై పడింది. కాటికి కాళ్లు చాపుకున్న వారు కూడా మేము సైతం అంటున్నారు. ఇక్కడ ప్రధాన పోటీదారుగా ఉన్న మాజీమంత్రి రేణుకాచౌదరి రాజ్యసభకు వెళ్లడంతో మరికొందరికి ఇప్పుడు ఈ సీటుపై కన్నుపడింది. అయితే అదిష్టానం ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందన్నది పక్కన పెడితే ఎవరికి వారు తామే అర్హులమని కాంగ్రెస్‌లో ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ నేత విహెచ్ కూడా ముందు వరసలోకి వచ్చారు. నాకు అన్యాయం జరిగింది కనుక ఖమ్మం సీటు ఇవ్వాలన్నది ఆన అభిమతంగా ఉంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరి స్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబసభ్యులు టికెట్ రేసులో ఉండగా, ఇప్పుడు మరికొన్ని కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. తమకంటే తమకే అవకాశం కల్పించాలంటూ పార్టీ సీనియర్లు బహిరంగంగా కోరుతున్నారు. ఇలా ఖమ్మం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డజన్ మంది లీడర్లు ఎవరి ప్రయత్నాల్లో వారుంటే, పొత్తుల్లో భాగంగా ఈ సీటును తమకు కేటాయించాలని సీపీఐ పట్టుబడుతుండడం ఆసక్తి రేపుతోంది. మొత్తంగా ఖమ్మం పార్లమెంట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ ఎక్కువయ్యింది. తొలుత ఇక్కడి నుంచి సోనియాను బరిలోకి దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు తీర్మానం కూడా చేసింది. అయితే అనూహ్యంగా సోనియా రాజ్యసబకు వెళ్లి పోయారు. కనుక ఆమె ఇక పోటీచేసే అవకాశం లేదు. ఒకవేళ ప్రియాంక ఓకే చెబితే ఇక పోటీ అన్నది ఉండదు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ రాజకీయాల్లో ఉంటూ, సోనియా కుటుంబానికి వీరవిధేయుడిగా చెప్పుకునే వీహెచ్ కూడా ఖమ్మం సీటు కోసం పట్టుపడుతున్నారు. తనకంటే అర్హతలెవరికి ఉన్నాయో చెప్పాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్ కూడా తాజాగా రేసులోకి వచ్చారు. హైదరాబాద్ సెంట్రిక్ గా పాలిటిక్స్ చేసే ఆయన, ఇటీవల ఖమ్మం డీసీసీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖమ్మం పార్లమెంట్ టికెట్ తనకివ్వాలని హైకమాండ్‌ను కోరారు. ఇక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌తో పాటు వ్యాపారవేత్త వీవీసీ రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరికి కాంగ్రెస్ ఇటీవల రాజ్యసభ సీటు కేటాయించడంతో ఆమె పోటీ నుంచి తప్పుకున్నారు. లేదంటే ఆమో కూడా రేసులో ఉండేవారే! మరోవైపు కామ్రేడ్లు కూడా ఖమ్మం సీటుపై కన్నేశారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని, ఒక్క అసెంబ్లీ సీటుతో సరిపెట్టుకున్న సీపీఐ, ఇప్పుడు తమకొక పార్లమెంట్ సీటు కేటాయించాలనే డిమాండ్ పెట్టింది. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపినప్పటికీ పొత్తులు, సీట్ల సర్దుబాటుపై నిర్ణయం హైకమాండ్‌దేనని ఇక్కడి లీడర్లు స్పష్టం చేయడంతో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీపీఐ జాతీయ నేతలు చర్చించినట్టు సమాచారం. రాష్ట్రంలో తమకు పట్టున్న ఐదు ఆప్షన్లను కామ్రేడ్లు ముందుకు తెస్తున్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి స్థానాల్లో ఏదో ఒకటి కేటాయించాలని కోరుతున్నారు. ఇటీవల కొత్తగూడెం అసెంబ్లీ సీటును గెల్చుకోవడంతో పాటు సంస్థాగతం గా బలంగా ఉన్న ఖమ్మం పార్లమెంట్? స్థానం వైపే సీపీఐ మొగ్గుచూపుతోంది. 2014 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు పెట్టుకోగా, ఖమ్మం సీటును సీపీఐకి ఇచ్చారు. ఆ పార్టీకి అప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కె.నారాయణ ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. మళ్లీ ఇప్పుడు తమకే కేటాయించాలని సీపీఐ కోరుతోంది. 2014 ఎన్నికల్లో వైసీపీకి సీపీఎం మద్దతివ్వగా, అప్పుడు వైసీపీ తరపున పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిచారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్‌లో ఉండగా, సొంత తమ్ముడు ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. హైకమాండ్ ఎవరిని ఆదరిస్తుందో చూడాలి.

# కొడుకును బరిలోకి దింపబోతున్న మాగుంట



ఒంగోలు,ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఎట్టకేలకు వైసీపీకి రాజీనామా చేశారు. వచ్చే ఎన్నికల్లో తన తనయుడు ఎంపిగా పోటీ చేస్తారని ప్రకటించారు. రాజకీయంగా ఇక తన వారసత్వ రాజకీయాలను కొడుకుకు అప్పగించారు. కుమారుడు రాఘవరెడ్డికి ఎంపీ టికెట్ పై టీడీపీ అధిష్టానం నుంచి హామీ లభించిన తర్వాతే వైసీపీకి రాజీనామా చేసినట్లు ప్రచారం జరుగుతోంది. టిడిపిలో చేరేందుకు ముహూర్తం చూసుకుంటున్న ఆయన ఒకటి రెండు రోజుల్లోబాబు సమక్షంలో పార్టీలో చేరబోతున్నారని చెబుతున్నారు. మాగుంట ఫ్యాన్ గాలి వదిలి.. సైకిల్ ఎక్కుతున్న తరుణంలో ఇక్కడి రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మాగుంటకు టిక్కెట్ ఇచ్చేది లేదని జగన్ ఇప్పటికే తేల్చేశారు. ఇటీవల ఒంగోలు సభలో మాగుంటను ఆహ్వానించలేదు. గడచిన కొన్నాళ్ల నుంచి వైసీపీతో అనుబంధాన్ని తెంచుకున్న ఆయన.. బుధవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆత్మాభిమానాన్ని చంపుకోలేక వైసీపీని వీడుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే తన రాజకీయ భవిష్యత్, రాజకీయ వారసుడికి సంబంధించిన కీలక ప్రకటనను ఆయన చేశారు. ఒంగోలు ఎంపీ సీటును మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఇచ్చేందుకు వైసిపి అధిష్టానం అంగీకరించలేదు. శ్రీనివాసులు రెడ్డికి సీటు ఇప్పించేందుకు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ప్రయత్నించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో మాగుంట శ్రీనివాసులు రెడ్డి కొన్నాళ్లపాటు నిరీక్షించి తాజాగా రాజీనామా చేసి పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. ఒకటి రెండు రోజుల్లో ఆయన టిడిపిలో చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. వైసీపీకి రాజీనామా చేసిన సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి కీలక ప్రకటన చేశారు. గడిచిన కొన్నాళ్ల నుంచి తనకు, తన కుటుంబానికి అండగా ఉంటున్న ఒంగోలు ప్రజలు.. రానున్న రోజుల్లోనూ ఇదే విధమైన సహకారాన్ని తమ కుటుంబానికి అందించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా తన రాజకీయ వారసుడు మాగుంట రాఘవరెడ్డి బరిలో ఉంటారని, తనకు అందించిన సహకారాన్ని రాఘవరెడ్డికి అందించాలని ఈ సందర్భంగా ఆయన మీడియా ముఖంగా ప్రజలను కోరారు. ఈ వ్యాఖ్యలతో వచ్చే ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు దూరం అవుతారు అన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లోనే తన రాజకీయ వారసుడిని బరిలో దించడం ద్వారా.. రాఘవరెడ్డికి రాజకీయంగా లైన్ క్లియర్ చేయాలని మాగుంట శ్రీనివాసులు రెడ్డి భావించినట్లు చెబుతున్నారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డికి.. ఎంపీ స్థానంపై తెలుగుదేశం పార్టీ నుంచి క్లియరెన్స్ వచ్చిందా..? లేదా..? అన్నది తెలియాల్సి ఉంది. మాగుంట రాకతో టీడీపీకి కూడా బలం పెరుగుతుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.

# వంగరలో బండి కాన్వాయ్‌పై దాడి

హన్మకొండ, భాజపా ఎంపీ బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరిగింది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో బుధవారం చోటుచేసుకుంది. ప్రజాహిత యాత్రలో భాగంగా సంజయ్ అక్కడ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో వంగరలో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఇంటిని సందర్శించారు. అనంతరం ముల్కనూర్ బయల్దేరుత ండగా ఇద్దరు వ్యక్తులు కోడిగుడ్లు విసరడంతో అవి కాన్వాయ్‌లోని మీడియా వాహనంపై పడ్డాయి. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని భాజపా నేతలు ఆరోపించారు. పోలీసులకు ముందే సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో కోడిగుడ్లతో దాడి జరిగినా వారు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు భద్రత అక్కర్లేదు. పోలీసులు నాతో రావొద్దు. నా రక్షణ మా కార్యకర్తలే చూసుకుంటారని మండిపడ్డారు. ఈ ఘటనతో హనుమకొండ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కాన్వాయ్ పై గుర్తు తెలియని దుండగులు కోడిగుడ్లతో దాడితో పోలీసులు కూడా అలర్ట్ అయ్యారు. భీమదేవరపల్లి మండలం వంగరలో ఘటన జరిగింది. పీవీ నరసింహారావు స్వగ్రామంలో పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి వెళ్తుండగా కాన్వాయ్ పై కోడిగుడ్లు పడటం స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది. పీవీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల



నుంచి ప్రధానిగా పనిచేసిన ఏకైక నాయకుడు పీవీ నర్సింహారావు అని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ ఠీవిగా, పీవీ బహుభాషా కోవిదుడు, కవిగా, రచయితగా, జర్నలిస్టుగా పనిచేశారని తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని గట్టెక్కించి దేశానికి ఎనలేని సేవలను చేశారని చెప్పారు. అలాంటి వ్యక్తికి భారత రత్న ప్రకటించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. పీవీలాంటి గొప్ప వ్యక్తి చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్య క్రియలు జరపకుండా పీవీ ఆత్మను, ఆయన కుటుంబ సభ్యులను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. పీవీని కాంగ్రెస్ పార్టీ ఎందుకు అవమానించిందో ఇప్పటికీ వివరణ ఇవ్వలేదన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం కూడా వ్యక్తం చేయలేదని విమర్శించారు.

# మహిళలను కించపరిచేలా రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్,మహిళలను కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగానే రేవంత్ రెడ్డి భాష ఉందని.. ముఖ్యమంత్రి అనే సోయి ఆయనకు లేదని మండిపడ్డారు.ఇందిరమ్మ రాజ్యం అంటూ మహిళలను అగౌరవపర్చే విధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడిన సత్యవతి రాథోడ్.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఎన్ని హామీలు ఉన్నాయో రేవంత్ రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల్లో మొత్తం 13 హామీలు ఉన్నాయన వివరించారు. మహాలక్ష్మీ పథకం కిందనే మూడు హామీలు ఉన్నాయని సత్యవతి రాథోడ్ అన్నారు. మహిళలకు ఇస్తామన్న 2,500 రూపాయల హామీ ఏమైందని ప్రశ్నించారు. 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ 40 లక్షల మందికి మాత్రమే వర్తిస్తుందని.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులకు ఈ స్కీం వర్తింపజేయాలని అన్నారు. గ్యాస్ కనెక్షన్లు కేవలం మహిళల పేరు మీద ఉంటేనే సబ్సిడీ వస్తుందని ప్రభుత్వం చెప్తోందని.. గ్యాస్ కనెక్షన్లు పురుషుల పేరు మీద ఉన్నా సబ్సిడీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం బోగస్ పథకంగా మారిందని ఆమె ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులను నడపాలని సత్యవతి రాథోడ్ కోరారు. మహిళలకు సరిపడా బస్సులను ప్రభుత్వం నడపాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల చట్టబద్ధత ఏమైందని నిలదీశారు. పింఛన్లు 4,000 ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని ఆరోపించారు. గుడ్డిగా హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఆరు వందల కొర్రీలు పెడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పరుష పదజాలం మానుకోవాలని సత్యవతి రాథోడ్ హితవు పలికారు. కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడమే రేవంత్ రెడ్డి ఎజెండాగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీటును టచ్ చేసే వాళ్లు పక్కనే ఉన్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నారని అన్నారు. తాను జైలుకు వెళ్లానని అందరిని జైలుకు పంపాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు. దళితులు, గిరిజనులకు బీఆర్ఎస్ ప్రభుత్వం 100 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చిందని సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేది 100 యూనిట్లేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన ఉద్యోగ నియామక పత్రాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించినవే అని గుర్తుచేశారు. రైతులకు ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో కౌలు రైతులను ఏ విధంగా గుర్తిస్తారని ప్రశ్నించారు. రైతులకు ఇస్తామన్న బోనస్ ఏమైందని నిలదీశారు. మేడిగడ్డను రిపేర్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని అన్నారు.

# త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు



హైదరాబాద్,పదవులు, అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులే చరిత్రలో నిలిచిపోతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను క్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలతోపాటు ఇతర హామీలను కూడా నెరవేరుస్తామన్నారు. అలాగే త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ధరణిలో సవరణలు చేసి ఎలాంటి సమస్యలు లేకుండా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఖమ్మంలోని పాలేరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్తో కలిసి లబ్దిదారులకు కల్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కులను తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఆ తర్వాత మహమ్మదాపురంలో రూ.5 కోట్లతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, వెంకటగిరిలో రూ.2.65 కోట్లతో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన ఆరు హామీల్లో ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. మరో రెండు హామీలు (ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్) కూడా అమల్లోకి తెచ్చారు. ప్రభుత్వం ఎంత కష్టమైనా హామీని నెరవేరుస్తుంది. ప్రజా పాలన కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన వారందరికీ రూ.500కే ఎల్పీజీ సిలిండర్ ఇస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణి పేరుతో గత ప్రభుత్వం వేలాది ఎకరాలను ఆక్రమించిందని ఆరోపించారు. అర్హులైన కుటుంబాలకు త్వరలోనే తెల్ల రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. మహిళలకు త్వరలోనే రూ.2,500 సాయం అందిస్తామని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలామంది పేదలకు రేషన్ కార్డులు అందక ఇబ్బందులు పడ్డారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నిక సమయంలో కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. కానీ ఎన్నికల కోడ్, ఇతరత్రా సమస్యల వల్ల సాధ్యపడలేదు. అయితే కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులోని కొన్ని పథకాలకు కార్డు అనుసంధానం తప్పనసరి కావడంతో చాలామంది వినియోగదారులు కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనతో దరఖాస్తులు చేసుకున్నారు. ఇతర పథకాల కంటే రేషన్ కార్డు జారీ కోసమే ఎక్కువ అప్లికేషన్స్ రావడం గమనార్హం. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి కీలక అప్డేట్ ఇవ్వడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## మేడిగడ్డ యాత్రకు బందోబస్తు: డిజపి

హైదరాబాద్, మార్చి 1వ తేదీన బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో మేడిగడ్డ కార్యక్రమానికి అనుమతి కోరుతూ డీజీపీ రవి గుప్తాకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నేతృత్వంలోని బృందం వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా మేడిగడ్డకు వెళ్లే రూట్ మ్యాప్‌ను కూడా డీజీపీకి అందజేశారు. బీఆర్ఎస్ వినతిపత్రంపై డీజీపీ సానుకూలంగా స్పందించారు. చలో మేడిగడ్డ పర్యటనకు తగిన బందోబస్తు కల్పిస్తామని బీఆర్ఎస్ నేతలకు డీజీపీ రవి గుప్తా తెలిపారు.

# విధ్వంసం చేసిన పాలకులను తరిమికొడదాం

తాడేపల్లిగూడెం: చరిత్ర తిరగరాద్దాం విధ్వంపమైన రాష్ట్రాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు సైకో సీఎం జగన్ వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ సాధనకు అందరూ కలిసికట్టుగా పోరాడుదాం అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు.ప్రతిపక్ష తెలుగుదేశం- జనసేన సంయుక్తంగా ఎన్నికల సమర శంఖాన్ని పూరించాయి. ఎన్నికల రణభేరిని మోగించాయి. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఒకే వేదికపై కనిపించడంతో అభిమానుల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం సమీపంలో గల ప్రతిపాడు వద్ద ఉమ్మడి బహిరంగ సభను ఏర్పాటు చేశాయి టీడీపీ-జనసేన. దీనికి తెలుగు జన విజయ కేతనం జెండాగా పేరు పెట్టిన ఈ సభకు లక్షలాది మంది తరలివచ్చారు. 21 ఎకరాల్లో ఈ సభను ఏర్పాటు చేయగా.. స్థలం చాలలేదు. కిటకిటలాడిందిఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, ఈ సభ తాడేపల్లిగూడెం చరిత్రను తిరిగి రాస్తుందని, తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తు తమ పార్టీలు అధికారంలోకి రావటానికి కాదు, ఐదు కోట్ల ప్రజల భవిష్యత్తు కోసం జత కలిశామన్నారు.

విధ్వంసం చేసిన పాలకులను తరిమికొడదాం..

రాష్ట్రంలో వైఎస్ఆర్ దొంగలపై పోరాడుతున్నామని, అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన పాలకులను తరిమి తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు. తాడేపల్లి గూడెం సభలో జనం స్పందన చూసి తాడేపల్లి ప్యాలెస్ కంపించిపోతోందని . ఈ సభ రాష్ట్రానికి శుభసూచకం, నవోదయం అని, చంద్రబాబు వివరించారు. ఒక వ్యక్తి అహంకార వ్యక్తి చేసిన విధ్వంసంతో నష్టపోయాం, ఇక ఈ విధ్వంసాన్ని కొనసాగనీయం, వైనాట్ 175 అంటున్నాడని, కానీ వైనాట్ పులివెందుల అని చంద్రబాబు ప్రశ్నించారు.పులివెందులలో తప్పక ఓడిస్తామన్నారు. హూ కిల్డ్ బాబాయ్, హూ కిల్డ్ బాబాయ్ అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. కుప్పంలో కృష్ణా నీళ్లు పేరిట 23 గంటల సినిమా చూపించారని, సినీ సెట్టింగ్లతో గేట్లు పెట్టారని, ఈ నాటకాలు జనానికి తెలిసిందని, తనను లక్ష ఓట్ల మెజారిటీతో జనం గెలిపిస్తారని వివరించారు.వైసీపీ గూండాల చరిత్ర ముగిసినట్టే..ఇక వైసీపీ గూండాల చరిత్ర ముగిసినట్టే, తమ పార్టీ అభ్యర్థులు విద్యావంతులు కాగా.. వైసీపీ అభ్యర్థులు స్మగ్లర్లు అని అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇస్తాం, రైతులకు అండగా ఉంటాం, సంపద పెంచుతాం, సంపద ఆదాయాన్ని అందరికీ పెంచుతామం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులందరిని దృష్టిలో పెట్టుకుని మ్యానిఫెస్టో విడుదల చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి నాయకుడిని గుర్తుపెట్టుకుంటామని,



బాధపడవద్దని, ఇగోలు వద్దని, ప్రతినాయకుడి శ్రమను గుర్తిస్తామని పవన్ సమక్షంలో చంద్రబాబు హామీ ఇచ్చారు.

## కరీంనగర్‌కు ఏం చేశావో చెప్పు బండి

వేములవాడ,రాముడి జన్మ ఎక్కడాఅని అడిగే మూర్ఖుడు ఉన్నాడా? రాముని పేరు చెప్పి ఓట్లు అడుకుంటున్నారు. మార్కెటింగ్ చేసుకుంటున్నారు. రాముడి గురించి తప్పుగా మాట్లాడితే సజీవ దహనానికి సిద్ధమని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం వేములవాడ మండలం నాంపల్లి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బండి సంజయ్ అమ్మకు పుట్టినవా అని అన లేదు అంటున్నాడు. అమ్మను రాజకీయాల్లోకి తీసుకువచ్చింది ఎవరని ప్రశ్నించారు. హుస్నాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద బతికున్న మా అమ్మను పట్టుకొని తప్పుగా మాట్లాడావు. మా అమ్మ ఆత్మ ఘోషిస్తుంది వెధవ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో కరీంనగర్ ఎంపీగా చేసిన అభివృద్ధిపై చర్చకు రమ్మంటే రావడం లేదన్నారు. హిందువుని చెప్పు కుంటున్న బండి సంజయ్ వేములవాడ దేవస్థానానికి ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. దండం పెట్టి అడుగుతున్న.. అందరిని కోరుతున్న ఈ మూర్ఖుడు ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గానికి ఏం చేశాడో నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com